## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం


Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:331 | శుక్రవారం జూలై 03, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## నీట్, జేఈఈ ఆధారిత అడ్మిషన్లలో..

### 50శాతం మార్కుల వెయిటేజీ..?




దిల్లీ: ప్రవేశ పరీక్షల పేపర్ లీకేజీ ఘటనలపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతోన్న వేళ.. వైద్య విద్య, ఇంజినీరింగ్ వంటి కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి కీలక మార్పులు చేసేందుకు విద్యాశాఖ సిద్ధమైంది. ఈ ప్రవేశాలకు బోర్డు పరీక్షల మార్కులను కూడా పరిగణనలోకి తీసుకునే అంశాన్ని పరిశీలిస్తోంది. 50 శాతం మార్కుల వెయిటేజీని తీసుకొచ్చేలా కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.
“మెడికల్, ఇంజినీరింగ్ వంటి కోర్సుల్లో ప్రవేశాల కోసం బోర్డు పరీక్షల్లో వచ్చిన మార్కుల నుంచి 50 శాతం వెయిటేజ్ తీసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నాం. సిలబస్‌కు మరింత అనుగుణంగా ప్రవేశ పరీక్షలను మార్చడం, కోచింగ్ సెంటర్లపై ఆధారపడటాన్ని తగ్గించడం, కంప్యూటర్ ఆధారిత పరీక్షల వైపు క్రమంగా మారడం కోసం ఈ ప్రతిపాదనలు తీసుకొస్తున్నాం” అని సదరు వర్గాలు వెల్లడించాయి. ప్రవేశ పరీక్షల్లో పారదర్శక విధానాల అమలు కోసం గతేడాది కేంద్ర విద్యాశాఖ 9 మంది సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఈ కమిటీ ‘మార్కుల వెయిటేజీ’ అంశంపై కసరత్తులు చేస్తోంది. దీనిపై రానున్న వారాల్లో కేంద్ర ప్రభుత్వానికి తుది నివేదిక సమర్పించనుంది. అనంతరం విద్యావ్యవస్థలో ప్రవేశాలకు సంబంధించి కేంద్రం కీలక సంస్కరణలు తీసుకొచ్చే అవకాశం ఉంది.

పేజి 2లో ▶

# 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం

## పాలనలో విస్తృతంగా సాంకేతికత వినియోగం



- ఐటీ నుంచి ఏఐ వరకు ఆధునిక సాంకేతికతకు ప్రాధాన్యం
- పేదలు, ధనికుల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు పి4 కార్యక్రమం
- స్వర్ణాంధ్ర 2047 ఎకనమిక్ ఇంటెలిజెన్స్ ఫర్ గవర్నెన్స్’ లో చంద్రబాబు

2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో తిరుపతిలో రెండు రోజుల రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌ను నిర్వహిస్తోంది. ’స్వర్ణాంధ్ర 2047 ఎకనమిక్ ఇంటెలిజెన్స్ ఫర్ గవర్నెన్స్’ అనే అంశంపై జరుగుతున్న ఈ సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యుడు ప్రొఫెసర్ ఎస్. మహేంద్ర దేవ్, భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్, కేంద్ర గణాంకాలు మరియు కార్యక్రమాల అమలు శాఖ కార్యదర్శి సౌరభ్ గార్గ్, నీతి ఆయోగ్ సభ్యులు బాలసుబ్రహ్మణ్యం, ప్రొఫెసర్ కె.వి. రాజు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఆర్థికాభివృద్ధి, పాలన, డేటా ఆధారిత నిర్ణయాలు వంటి అంశాలపై వారు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను విజయవంతంగా అమలు చేయడంలో ప్రభుత్వ అధికారులను సన్నద్ధం చేయడం ఈ వర్క్‌షాప్ ప్రధాన లక్ష్యం. ప్రణాళికల రూపకల్పన నుంచి వాటి అమలు వరకు అనుసరించాల్సిన వ్యూహాలపై అధికారులకు అవగాహన కల్పించనున్నారు. భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడంలో డేటా, సాంకేతికత పాత్రపై ప్రత్యేక చర్చలు నిర్వహిస్తున్నారు. ప్యానల్ చర్చల్లో పాల్గొన్న నిపుణులు ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న పలు కార్యక్రమాలను అభినందించారు.

పేజి 2లో ▶



### ఆమె అందమైన నా చిట్టి చెల్లి..

# ప్రధాని మోదీ

- జపాన్ ప్రధానికి మోదీ ఘన స్వాగతం.
- “నా చిట్టి చెల్లి” అంటూ మోదీ ఆత్మీయ వ్యాఖ్య.
- రక్షణ, సాంకేతిక రంగాలపై చర్చలు.
- భారత్--జపాన్ బంధం మరింత బలోపేతం.
- పరస్పర విశ్వాసమే బలమని మోదీ వ్యాఖ్య.

2లో

## తిరుపతిలో భాజపా నేత కుమార్తె పెళ్లి వేడుక.. ప్రముఖుల సందడి



2లో

## భట్టితో సిఎస్ మర్యాదపూర్వక భేటీ



రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గురువారం మధ్యాహ్నం తెలంగాణ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో భేటీ అయ్యారు. సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం డిప్యూటీ సీఎంను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు క్షేమసమాచారాలు చర్చించారు. సిఎస్‌గా నియమితులయినందుకు జాజును భట్టి అభినందించారు.

# శ్రీవారిని దర్శించుకున్న మంత్రి లోకేశ్

## బ్రహ్మాం చౌదరి, గౌతమిల నిశ్చితార్థానికి హాజరు



ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ గురువారం తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి సాధించాలని స్వామివారిని ప్రార్థించినట్లు మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. అనంతరం తిరుపతిలోని భూపాల్ హౌసింగ్ కాలనీలో తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ కే. గౌతమి శ్వేత నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏపీ కమ్మ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, కే. గౌతమి శ్వేతలను మంత్రి లోకేశ్ ఆశీర్వదించారు. వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్న ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతూ వారి ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేశ్ సమక్షంలో నాదెండ్ల బ్రహ్మం చౌదరి, గౌతమి శ్వేతలు ఉంగరాలు మార్చుకుని నిశ్చితార్థ వేడుకను నిర్వహించారు. మంత్రి లోకేశ్ ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివాహానికి ముందు జరిగిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. పలువురు టీడీపీ నేతలు, పార్టీ కార్యకర్తలు కూడా హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతుల జీవితంలో ఈ శుభ ఘట్టం చిరస్మరణీయంగా నిలవాలని మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు. రాత్రి తిరుమలలోని శృంగేరీ శారద పీఠంలో నాదెండ్ల బ్రహ్మం చౌదరి, గౌతమి శ్వేతల వివాహం జరగనుంది. ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకానున్నారు.

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు త్వరలో టెండర్లు

## తుది దశలో స్థలాల సేకరణ




- దశలవారీగా ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు
- 19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా వెయ్యి ఇళ్ల నిర్మాణం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

క్యూర్ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాంతంలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే టెండర్లు పిలవనుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ మరో రెండు నుంచి మూడు రోజుల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గోషామహల్ నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించిన పట్టాలను గురువారం నాడు మంత్రి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, స్థానికఎమ్మెల్యే రాజాసింగ్ తదితరులతో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ‘ప్రతి పేద కుటుంబానికి ఇల్లు‘ అనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.

2లో

## బోడుప్పల్‌లో భూపోరాటానికి దిగిన కవిత



అడ్డుకుని అరెస్ట్ చేసిన పోలీసులు

2లో

## అమరావతిపై జగన్ కొత్త డ్రామా: ఎమ్మెల్యే సోమిరెడ్డి

- అమరావతిపై జగన్ కొత్త డ్రామా
- విధ్వంస రాజకీయాలకు ప్రజలు బుద్ధి చెబుతారు
- అమరావతికి దేశవ్యాప్తంగా లభించిన మద్దతు
- రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి పనులు
- కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర భవిష్యత్తు




2లో

# సంపాదకీయం

## మనను మైమరిపించే మధుర మామిడి

కరుణామయుడు అయిన భగవంతుడు కనికరం లేని వేసవి కాలాన్ని ఎందుకు సృష్టించాడు? ఇదొక చిక్కు ప్రశ్న. నాకు తెలిసిన ఒకే ఒక్క సమాధానం : మామిడి పండు. ఈ పండ్లను మధురమూ, రసప్లావితమూ చేసేందుకు భగవంతుడు ఈ లోకం పైకి వేడిని వర్షించాడు. ప్రస్తుత రాజకీయ సందిగ్ధావస్థకు సమాధానం కూడా మామిడి పండ్లే సుమా! బంగాళాఖాతం నుంచి అరేబియా సముద్రం దాకా దేశవ్యాప్తంగా ప్రబలంగా వీస్తున్న రాజకీయ చండమారుతాల ఉధృతిని తట్టుకునేందుకు ఏమి చేయాలి? మధుర మామిడి పండ్లు ఆస్వాదించడమే కాదూ? మీకు వీలైతే ఆ ఫలరాజాల గురించి కూడా చదవండి.



గత వారాంతంలో నేను అదే చేశాను. నా స్నేహితుడు ఫాహీమ్ ఖాన్ తోట నుంచి నేరుగా పంపిన మధురాతి మధురమైన మామిడి పండ్లను ఆబగా ఆస్వాదించాను. నా మరో స్నేహితుడు సోపాన్ జోషి అద్భుత రచన 'మాంగిఫెరా ఇండికా: ఎ బయోగ్రఫీ ఆఫ్ మ్యాంగో' విశేష ఆసక్తితో చదివాను. 'ఇంగ్లీష్ వారికి వాతావరణం ఎలాగో భారతీయులకు మామిడి పండ్లు అలాంటివి' అని జోషి నొక్కి చెప్పారు. ఆయన ఇంకా ఇలా రాశారు: 'ఆ మధుర ఫలం గురించి మనం ఎంత ఎక్కువగా మాట్లాడితే అది అంత ఎక్కువగా మనకు దర్పణం అవుతుంది. జనులు మామిడి పండు గురించి మాట్లాడినప్పుడు అంతిమంగా తమ వ్యక్తిగత మూలాలను, అభిరుచులను, ప్రాంతీయ వారసత్వాన్ని వెల్లడిస్తారు. మన మామిడి పండ్లు మనలను నిర్వచిస్తాయి'.

సరే మామిడి పండ్ల విషయంలో నా పక్షపాతాల గురించి కూడా మనసు విప్పుతాను. నేను పుట్టిన హర్యానా ప్రాంతమూ, నేను పెరిగిన రాజస్థాన్ ప్రాంతమూ మామిడి పండ్లకు ప్రసిద్ధమైనవి కావు. కనుక మామిళ్లలో ఉత్తమమైనవి ఏవి అనే విషయమై చర్చలో నన్ను నేను తటస్థ తీర్పరిగా భావించుకుంటున్నాను. అల్ఫోన్సో మామిడి పండు రుచిలో పరిపూర్ణమైనది కానప్పటికీ అధికధర పొందుతున్నదని నేను విశ్వసిస్తున్నాను. ఆ ప్రకారం చూస్తే, అఖిల భారత అల్ఫోన్సో వ్యతిరేక సంఘానికి నేను జీవితకాల అధ్యక్షుడిని. రెండో సభ్యుడు చేరిక కోసం ఇంకా నిరీక్షిస్తున్నాను. సఫైదా మామిడి పండు వీధి చివర ఉండే పండ్లరసాల దుకాణాలలో వినియోగం కోసం పుట్టిందని నా అభిప్రాయం. దశేరీ మామిడి పండు లతామంగేష్కర్ మధురగానంలా సుమధురమైనది. ఆ గానమూ, ఈ రసాలమూ మనకు సంపూర్ణ సంతృప్తినిస్తాయి. లంగ్డా రుచి గీతాదత్ గానం వలే శ్రేష్ఠమైనది, ఉల్లాసాన్నిచ్చేది, సందేహం లేదు. చౌసాకు సాటివచ్చే మామిడి పండు మరేదీ లేదు. చౌసా మాధుర్యాన్ని వర్ణించేందుకు ఎటువంటి ఉపమ అవసరం లేదు. ఆ పేరే దివ్యమైనది.

నా స్నేహితుడు పంపిన మధుర ఫలాలను ఆస్వాదిస్తూ ఆయా మామిడి పండ్ల గురించి పునరాలోచించడం ప్రారంభించాను. ఇంతకు ముందు గులాబ్ జామ్‌ను నేను ఎందుకు రుచి చూడలేదని నాలో నేను ఆశ్చర్యపోయాను. మామిళ్ల గురించిన ఈ చర్చని హఠాత్తుగా మిఠాయిల వైపు మార్చుతున్నానని మీరు పొరపడకండి. నేను మామిళ్లలో రకాల గురించే మాట్లాడుతున్నాను. ఏటా మూడు నెలల పాటు మే 18 నుంచి ఆగస్టు 15 దాకా నా ఆలోచనలన్నీ వాటిచుట్టూనే తిరుగుతూంటాయి. నిర్దిష్ట తేదీలను ఎందుకు చెప్పానని మీరు తెలుసుకోవాలనుకుంటున్నారా? మా మొదటి బిడ్డ తల్లి గర్భంలో ఉన్నప్పుడు డాక్టర్ సూచన మేరకు జెస్టేషనల్ డయాబెటిస్ కారణంగా మామిడి పండ్లను తినడం నిలిపివేశాము. కఠినమైన ఆహార నియమమది. ప్రసవం తరువాత ఆ ఆహార నియమాల నుంచి విముక్తి లభించింది. ఆ ఆనందాన్ని మామిడి పండ్ల విందుతో వేడుక చేసుకున్నాం ఆ వేడుక ఆచారం క్రమంగా ఏటా జరిగే సంప్రదాయంగా పరిణమించింది.

సరే, మళ్లీ గులాబ్ జామున్ విషయానికి వస్తాను. అది ఒక చిన్న, ఆకుపచ్చని వర్ణంలో ఉండే మామిడి పండు. లంగ్డా అని పొరపడేందుకు అవకాశమూ ఉన్నది. రుచి, రూపంలో దానికంటే మిన్న అయినది, సందేహం లేదు. దానిపై మీరు చాకును ఉపయోగించనవసరం లేదు. తోలు తీసేసి నోట్లో పెట్టుకుని జుర్రుకోవచ్చు. ఐదు శతాబ్దాల క్రితం మొగల్ సామ్రాజ్య స్థాపకుడు బాబర్ తన ఆత్మకథలో గులాబ్ జామున్ ఆస్వాదించడం గురించి అలానే రాశాడు. ఢిల్లీకి సమీపంలోనే గులాబ్ జామున్ మామిళ్లను ఇచ్చే మామిడి తోటలు ఉన్నాయి.. షాజహాన్ చక్రవర్తికి విశ్వసనీయుడు అయిన అధికారి ఒకరు మీరట్‌కు సమీపంలో

## ప్రైమరీ స్కూల్లో పుస్తకాలు పంపిణీ చేసిన సర్పంచ్ నక్క బోజేందర్

జనసముద్రం దినపత్రిక,నందిపేట్ మండల ప్రతినిధి: జడల గంగాధర్

ఉమ్మడ, నందిపేట్:



మండలంలోని ఉమ్మడ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం సర్పంచ్ నక్క బోజేందర్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ "మన గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నవారే నేడు ఉన్నత స్థాయిలో ఉండి ప్రజలకు సేవ చేస్తున్నారు. కాబట్టి గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి" అని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

### ప్రభుత్వ బడిలో చేరిస్తే ఐదేళ్లు ఇంటి పన్ను మాఫీ:

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన తల్లిదండ్రులకు గ్రామ పంచాయతీ తరఫున ఐదేళ్ల పాటు ఇంటి పన్ను మాఫీ చేస్తున్నట్లు సర్పంచ్ నక్క బోజేందర్ ప్రకటించారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బర్రె ఆనంద్, ఇతర వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉమ్మడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ నక్క బోజేందర్. చిత్రంలో ఉప సర్పంచ్ బర్రె ఆనంద్, ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు త్వరలో టెండర్లు

మొదటి పేజీ తరువాయి

క్యూర్ పరిధిలోని 19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కో చోట కనీసం 500 నుంచి 1000 ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం రెండో, మూడో విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే ఒక్కో నియోజకవర్గానికి 5500 వరకు ఇళ్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేస్తూ, పట్టణ ప్రాంతాల్లో భూమి విలువ ఎకరాకు రూ.100 నుంచి రూ.200 కోట్ల వరకు ఉన్నా కూడా ఆ భూముల విలువను పక్కనబెట్టి పేదలకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి వారి పేరిట పట్టాలు ఇస్తామని మంత్రి తెలిపారు. ధూల్‌పేట ప్రాంతంలో గత ప్రభుత్వ కాలంలో అసంపూర్తిగా నిలిచిపోయిన 125 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి అందిస్తున్నామని, మిగిలిన పేదలకు కూడా ఇళ్లు మంజూరు చేసేలా పరిసర ప్రాంతాల్లో స్థలాలను గుర్తించేందుకు కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.పేదలను నగరాల నుంచి 30 కిలోమీటర్ల దూరంలోకి తరలించి ఇళ్లు కట్టే విధానం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండదని, వారి జీవనాధారాలకు దగ్గరగా, అదే నియోజకవర్గ పరిధిలోనే ఇళ్లు అందించడం ప్రభుత్వ కట్టుబాటు అని మంత్రి స్పష్టం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే కేవలం రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ఇళ్లు నిర్మిస్తుందని, అది సాధ్యం కాకపోతే తాను రానున్న ఎన్నికల్లో పోటీ చేయనని విసిరిన సవాల్‌కు ఇప్పటివరకు బీఆర్ఎస్ నేతల నుంచి స్పందన రాలేదని గుర్తుచేశారు. పేదల ఇళ్ల నిర్మాణంలో ప్రయోజనం లేదనే ఆలోచనతో బీఆర్ఎస్ ప్రభుత్వం భారీ ప్రాజెక్టుల పేరుతో అవినీతికి పాల్పడిందని ఆరోపిస్తూ, కాంగ్రెస్ మాత్రం అదే నిధులను పేదల గూడు కోసం వినియోగిస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా గుడిసెల్లేని తెలంగాణ లక్ష్యాన్ని సాధిస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

## బోడుప్పల్‌లో భూపోరాటానికి దిగిన కవిత

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవితను బోడుప్పల్‌లో పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని బోడుప్పల్‌లో భూ పోరాటానికి టీఆర్ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా బోడుప్పల్ చేరుకుని భూ పోరాటం చేస్తున్న కవితను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో టీఆర్ఎస్ కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు. తోపులాట చోటు చేసుకోవడంతో కవితతో పాటు టీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి బొల్లారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఉప్పల్‌లో ఈరోజు తెలంగాణ ఉద్యమకారులు, మహిళల రక్తం చిందిందని కవిత అన్నారు. బొల్లారం పీఎస్ వద్ద టీఆర్ఎస్ చీఫ్ మాట్లాడుతూ.. మహిళలు, తెలంగాణ ఉద్యమకారులపై పోలీసులు విచక్షణారహితంగా లాఠీఛార్జ్ చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను మాత్రమే అడిగాం తప్ప వేరే డిమాండ్లు ఏమీ అడగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నేటి నుంచి కౌంట్‌డౌన్ స్టార్ట్ అయ్యిందన్నారు. ఉద్యమకారులకు వాళ్లు ఇస్తామన్న 250 గజాల స్థలం ఇవ్వాలని మాత్రమే అడిగామని తెలిపారు. కచ్చితంగా ఉద్యమకారులకు ఇస్తామన్న హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అడిగితే ఉద్యమకారులపై లాఠీఛార్జ్ చేసి రక్తం చిందేలా కొట్టడం అన్యాయమన్నారు. ఉద్యమకారులకు ఇస్తామన్న హామీలను ఈ ప్రభుత్వానికి రోజూ గుర్తు చేస్తూనే ఉంటామని కవిత స్పష్టం చేశారు.

## పదవీవిరమణ వయసు 62 ఏళ్లకు పెంపు

**కేబినేట్ నిర్ణయానికి అనుగుణంగా జివో జారీ**

పీఎస్‌యూలు, కార్పొరేషన్లు, సొసైటీల ఉద్యోగులకు సంబంధించిన పదవీ విరమణ వయసును 60 ఏళ్ల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. గతంలో రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించిన తీర్మానానికి అనుగుణంగా సర్కార్ గురువారం ఉత్తర్వులు ఇచ్చింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఈ నిర్ణయం 2022 జనవరి 1 నుంచి రిట్రోస్పెక్టివ్‌గా అమలు కానుంది. అలాగే, 60 ఏళ్ల వయసులో పదవీ విరమణ పొందిన అర్హులైన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకునే అవకాశం ఉంది. మళ్లీ జాబ్‌లో చేరే వరకు ఉన్న గ్యాప్ పీరియడ్‌కు జీతం ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. గ్యాప్ పీరియడ్‌ను సీనియారిటీ, ప్రమోషన్ల కోసం పరిగణనలోకి తీసుకోరని పేర్కొంది. కోర్టు ఆదేశాల మేరకు 62 ఏళ్ల వరకు పనిచేసిన ఉద్యోగులకు పూర్తి స్థాయి సర్వీస్ బెనిఫిట్స్ అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 60 ఏళ్లకు పదవీ విరమణ పొంది తిరిగి విధుల్లో చేరేందుకు ఆసక్తి లేని ఉద్యోగులకు పాత నిబంధనల ప్రకారమే రిటైర్మెంట్ వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నిర్ణయాన్ని అమలు చేసేందుకు సర్వీస్ రూల్స్‌లో అవసరమైన సవరణలు చేయాలని సంస్థలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే ప్రతి సంస్థ తమ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించింది. అన్ని శాఖలు తమ పరిధిలోని పీఎస్‌యూలు, కార్పొరేషన్లు, సొసైటీలకు వెంటనే ఉత్తర్వులను పంపాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

## విద్యుత్ అంతరాయాలకు చెక్ పెట్టండి

**లో ఓల్టేజీ సమస్సయలు తక్షణం పరిష్కరించండి**

**అధికారులను ఆదేశించిన మంత్రి గొట్టిపాటి**



రాష్ట్రంలో విద్యుత్ అంతరాయాలు, లో వోల్టేజ్ సమస్యల నివారణకు చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ సరఫరా, ప్రాజెక్టుల పురోగతి, థర్మల్ ఉత్పత్తిపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ట్రాన్స్‌కో ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల జాప్యంపై కాంట్రాక్టర్లతో సమీక్షించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి క్షేత్రస్థాయిలో సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. జనవరి – జూన్ మధ్య థర్మల్ ఎ÷–లాంట్ల పీఎల్ఎఫ్ 80 శాతానికి పైగా నమోదు అయ్యిందని.. గత ప్రభుత్వ హయాంలో పీఎల్ఎఫ్ 45 – 50 శాతం మధ్యే ఉండేదని మంత్రి వ్యాఖ్యానించారు. థర్మల్ కేంద్రాల్లో కనీసం 15 రోజుల బొగ్గు నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. ఏపీ జెన్‌కోను బలోపేతం చేసి స్వీయ విద్యుత్ ఉత్పత్తిని పెంచాలన్నారు. విద్యుత్ కొనుగోళ్లు తగ్గించే దిశగా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలకు బీఈఎస్ఎస్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. విద్యుత్ రంగ సేవలపై ప్రజల్లో మరింత సంతృప్తి పెరిగేలా అధికారులు పనిచేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు జారీ చేశారు.

## 14 సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణ

**కొత్తగా పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీల నియామకం**

: కరీంనగర్, వరంగల్, వికారాబాద్ జిల్లాల పరిధిలోని 14 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణ దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా సంఘాల పాత పాలక వర్గాల స్థానంలో కొత్త పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నూతన కమిటీల పదవీకాలం ఆరు నెలలు లేదా సహకార సంఘాల తదుపరి ఎన్నికలు జరిగే వరకూ కొనసాగుతుందని స్పష్టం చేసింది. సంఘాల పరిధిలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా, వారి సేవలకు ఎక్కడా అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకే ప్రభుత్వం ఈ తాత్కాలిక ఏర్పాట్లు చేసింది. పీఏసీఎస్‌ల పూర్తి స్థాయి పునర్వ్యవస్థీకరణ పక్రియ పూర్తయ్యే వరకు ఈ నూతన పర్సన్–ఇన్–చార్జ్ కమిటీలు బాధ్యతల్లో ఉంటాయి. ఈ సంఘాలలో గత కొంతకాలంగా చోటుచేసుకుంటున్న తీవ్ర పరిపాలనా లోపాలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా వ్యవసాయ రుణాల వసూళ్ల పక్రియలో తీవ్ర జాప్యం జరగడం, గడువు ముగిసినా బకాయిలు చెల్లించని డిఫాల్టర్లపై పాత కమిటీలు ఎలాంటి కఠిన చర్యలూ తీసుకోకపోవడం వంటి అంశాలపై సహకార శాఖకు నివేదికలు అందాయి. పాత పాలక వర్గాల నిర్లక్ష్యం కారణంగా సంఘాల ఆర్థిక పరిస్థితి దెబ్బతినడంతో పాటు సంస్థాగతంగా తీవ్ర లోపాలు తలెత్తాయని నివేదికలో తేలింది. ఈ నేపథ్యంలోనే సహకార రంగాన్ని బలోపేతం చేయడానికి, పారదర్శకతను పెంచడానికి వీలుగా పాత కమిటీలను రద్దు చేస్తూ కొత్త కమిటీలను నియమించారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడిన వెంటనే ఈ 14 సంఘాల నూతన పర్సన్–ఇన్–చార్జ్ కమిటీలు బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమయ్యాయి.

## 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లఅక్ష్యం

మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా నియోజకవర్గాల వారీగా రూపొందిస్తున్న విజన్ ప్లాన్, పి4 కార్యక్రమం, గ్రామ స్థాయి డేటా సేకరణ, పాలనలో కృత్రిమ మేధ వినియోగం వంటి అంశాలను ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు దేశంలోని ఇతర రాష్టాల్లో్ర కనిపించడం లేదని, వీటిని జాతీయ స్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సాంకేతికతను పాలనలో విస్తృతంగా వినియోగిస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఐటీ నుంచి ఏఐ వరకు ప్రతి ఆధునిక సాంకేతికతను రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగిస్తు న్నామని చెప్పారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రాన్ని తీసుకురావడానికి తాము అమెరికా వరకు వెళ్లి కృషి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే ఆధార్‌ను దేశంలో ఒక గేమ్ చేంజర్‌గా అభివర్ణిస్తూ, ప్రతి ప్రభుత్వ పథకాన్ని ఆధార్‌తో అనుసంధానం చేయడం వల్ల డూప్లికేషన్‌లను నివారించడం సాధ్యమైందన్నారు. ప్రస్తుతం ప్రపంచం డేటా ఆధారిత ఆర్థిక వ్యవస్థ వైపు వేగంగా అడుగులు వేస్తోందని చంద్రబాబు అన్నారు. 'డేటానే సంపదగా మారిన ఈ యుగంలో డేటా ఆధారిత నిర్ణయాలే భవిష్యత్తును నిర్దేశిస్తాయి' అని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కాకుండా రాష్ట్రంలో సంపద సృష్టికి ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడం కూడా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. స్వర్ణాంధ్ర విజన్‌లో పెట్టుబడుల ప్రాధాన్యాన్ని ప్రత్యేకంగా చేర్చినట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని శాఖల డేటాను ఒకే వేదికపైకి తీసుకువచ్చే లక్ష్యంతో 'డేటా లేక్' ఏర్పాటు చేస్తున్నామని సీఎం అన్నారు. అలాగే ప్రజల ఆరోగ్య రికార్డులను పూర్తిగా డిజిటలైజ్ చేసి 'సంజీవని' ప్రాజెక్టును అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ సేవలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. పేదలు, ధనికుల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు పి4 కార్యక్రమాన్ని రూపొందించామని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ప్రతి కుటుంబ జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ఉమ్మడి కుటుంబ వ్యవస్థను ప్రోత్సహించడం, సమగ్ర అభివృద్ధిని సాధించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. దేశంలోనే మొదటిసారిగా విజన్ 2020ను రూపొందించినప్పుడు అనేక విమర్శలు ఎదుర్కొన్నామని చంద్రబాబు గుర్తు చేశారు. అయితే కాలక్రమేణా ఆ ఆలోచనల ప్రాముఖ్యత అందరికీ అర్థమైందన్నారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను రూపొందిస్తున్నామని తెలిపారు.

## ఆమె అందమైన నా చిట్టి చెల్లి.. ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

భారత పర్యటనకు వచ్చిన జపాన్ ప్రధాని సనాయె తకాయిచిని ప్రధాని మోదీ (గ్రావీ వీశీఐ) సాదరంగా ఆహ్వానించారు. గురువారం ఇరువురు నేతలూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను తన అందమైన తన చిట్టి చెల్లెలుగా మోదీ అభివర్ణించారు. భారతదేశ వృద్ధి ప్రయాణంలో జపాన్ పాత్ర కీలకమని కొనియాడారు. ఆత్మీయంగా మోదీ పిలిచిన పిలుపుపై తకాయిచి సంతోషం వ్యక్తంచేశారు. ఇరు దేశాలు అభివృద్ధి దిశగా సాగుతున్నాయని పేర్కొన్నారు.

దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భారత్–జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశం జరిగింది. రక్షణ, సాంకేతిక సహా పలు అంశాలపై వీరు చర్చలు జరిపారు. అనంతరం ఇద్దరు నేతలు మీడియాతో మాట్లాడారు. పరస్పర విశ్వాసం, వ్యూహాత్మక రంగాలలో ద్వైపాక్షిక సహకారంతో రెండు దేశాలు ఒక కొత్త దశలోకి ప్రవేశిస్తున్నాయని మోదీ ఈ సందర్భంగా అన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో నెలకొన్న అస్థిరత పరిస్థితుల్లో దేశాల మధ్య పరస్పర విశ్వాసమే వ్యూహాత్మక ఆస్తి అని ప్రధాని పునరుద్ఘాటించారు. దానికి అనుగుణంగానే భారత్–జపాన్ భాగస్వామ్యం ఉండటం గర్వకారణమని మోదీ కొనియాడారు.

## నీట్, జేఈఈ ఆధారిత అడ్మిషన్లలో..

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం మెడికల్, ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం నీట్ (చీజుజు), జేఈఈ (జీజుజు) వంటి ఎంట్రెన్స్ టెస్టులను నిర్వహిస్తున్నారు. బోర్డు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారు ఈ ప్రవేశ పరీక్షలు రాసి.. ఆ స్కోరు ఆధారంగా అడ్మిషన్లు సాధిస్తున్నారు. అయితే, ఇటీవలి కాలంలో ఈ ప్రవేశ పరీక్షల్లో మూల్యాంకన లోపాలు బయటపడటం, పేపర్ లీకేజీ వంటి ఘటనలు చోటుచేసుకోవడం తీవ్ర కలకలం సృష్టించింది. మరోవైపు, ఈ ప్రవేశ పరీక్షల్లో ర్యాంకుల కోసం విద్యార్థులు కోచింగ్ సెంటర్లపై తీవ్రంగా ఆధారపడటం, మెరుగైన ర్యాంకులు సాధించలేక బలవన్మరణాలకు పాల్పడటం వంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలోనే కేంద్రం తాజా మార్పులు తీసుకొచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

## తిరుపతిలో భాజపా నేత కుమార్తె పెళ్లి వేడుక..

మొదటి పేజీ తరువాయి

తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) బోర్డు సభ్యుడు, భాజపా సీనియర్ నేత గుడిపల్లి భానుప్రకాశ్ రెడ్డి కుమార్తె డాక్టర్ వైష్ణవి వివాహం డాక్టర్ హర్షవర్ధన్‌తో ఘనంగా జరిగింది. గురువారం తిరుమలలో జరిగిన పెళ్లి వేడుకకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న నవ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకకు మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

## అమరావతిపై జగన్ కొత్త డ్రామా: ఎమ్మెల్యే సోమిరెడ్డి

మొదటి పేజీ తరువాయి

వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి అమరావతిపై మరో కొత్త డ్రామా మొదలుపెట్టారని, రాష్ట్ర భవిష్యత్తుతో చెలగాటం ఆడవద్దని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హితవు పలికారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ కొత్తగా అమరావతికి, మావిగన్‌కు మధ్య పోటీ అనే నినాదాన్ని తీసుకురావడం హాస్యాస్పదమన్నారు. ఇది కేవలం ఎన్నికల నినాదం కాదని, భవిష్యత్‌ను నిర్మించే విజనరీ నాయకత్వానికి, రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టే విధ్వంస రాజకీయాలకు మధ్య పోటీ అని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమానికి వ్యతిరేకంగా వైసీపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

**దేశవ్యాప్త మద్దతు**

అమరావతి ప్రాంతంలో 50 వేల ఎకరాలకు పైగా భూమిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ప్రైవేట్ సంస్థలు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టాయని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సహా 15 జాతీయ బ్యాంకులు ఇక్కడ కార్యకలాపాలకు సిద్ధమవుతున్నాయన్నారు. లోక్‌సభలో 20కి పైగా జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలు అమరావతికి ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించాయని గుర్తు చేశారు. దేశమంతా రాజధానికి అండగా నిలిస్తే, వైసీపీ మాత్రం చర్చను బహిష్కరించి రైతుల త్యాగాలను, ప్రజల మనోభావాలను అవమానించిందని విమర్శించారు.

**లక్షల కోట్ల ప్రజల ఆస్తి**

అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ, ఎయిమ్స్, ఏఐ యూనివర్సిటీ వంటి ప్రతిష్ఠాత్మక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు వస్తున్నాయని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ భవనాలు, సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు వంటి నిర్మాణాలతో లక్షల కోట్ల రూపాయల ప్రజల ఆస్తి అక్కడ ఏర్పడుతుంటే, దానిని ధ్వంసం చేసేలా మాట్లాడటం బాధ్యతారాహిత్యమన్నారు. గత వైసీపీ పాలనలో పరదాలు కట్టి, చెట్లు నరికి జంగిల్ రాజ్ నడిపించారని, కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రజల్లో స్వేచ్ఛగా తిరుగుతున్నారని స్పష్టం చేశారు.

**అభివృద్ధి పనులు**

ప్రస్తుతం అమరావతిలో 57,821 కోట్ల రూపాయల విలువైన 97 రకాల అభివృద్ధి పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. గతంలో మూడు రాజధానుల పేరుతో మోసం చేసినందుకే ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నిరంతరం కష్టపడుతూ రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని వివరించారు.

# భూ సర్వే ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలి,

**●మద్దికల్ గ్రామంలో సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సు,**

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 2, 2026:**





ప్రభుత్వ ఆదేశం ప్రకారం మంచిర్యాల జిల్లాలో భూ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండలం మద్దికల్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భీమారం మండల తహసిల్దార్ ఎం. సదానందం తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను చూసి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటగా గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారించడం జరుగుతుందని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూములు సైతం నిర్ధారణ అవుతాయని తెలిపారు. పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం, మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం భూములను ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూ సర్వే సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లయితే న్యాయపరమైన చర్యలకు సులభతరమవుతుందని, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ చర్యలలో భాగంగా నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, న్యాయపరంగా రావలసిన భూమి అందుతుందని తెలిపారు. సర్వేయర్లు, ప్రజల సహకారంతో సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని తెలిపారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి పాఠశాలల్లోని తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని, ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి విద్యార్థులను పాఠశాలలకు పంపించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, విద్యార్థులు గైర్హాజరు కాకుండా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంక్, పైపు లైన్ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి సందర్శించారు. ప్రజలకు నిరంతరంగా త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత్ 2.0 పథకంలో చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేసే విధంగా గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జవీ రేవంత్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే జారె



**జన సముద్రం న్యూస్ హైదరాబాద్**

తెలంగాణ సెక్రటేరియట్ ముఖ్యమంత్రి కార్యాలయంలో జవీ రేవంత్ రెడ్డి గారిని మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు,అడ్లూరి లక్ష్మణ్ గారు, అజారుద్దీన్ గారు,సీతక్క గారితో మరియు సహచర ఎమ్మెల్యేల బృందంతో మర్యాదపూర్వకంగా కలసి అశ్వారావుపేట నియోజకవర్గంలోని గిరిజన, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకురావడం కొరకు అశ్వారావుపేటలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందించిన గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ గారు.

ఈ కళాశాల ఏర్పాటు ద్వారా అశ్వారావుపేటతో పాటు దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన వేలాది మంది గిరిజన, ఎస్సీ, బీసీ, ఓసీ పేద కుటుంబాల విద్యార్థులకు ఉచిత నాణ్యమైన డిప్లొమా విద్య అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే సీఎం గారికి వివరించారు.

అదేవిధంగా గిరిజన ఎమ్మెల్యేల బృందంతో కలిసి ఏజెన్సీ ప్రాంతాల సమగ్రాభివృద్ధి కొరకు అశ్వారావుపేట నియోజకవర్గానికి అదనంగా 2 వేల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, అర్హులైన గిరిజనులకు పోడు భూముల పట్టాలు పంపిణీ చేయాలని, ఆశ్రమ పాఠశాలలను ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేయాలని మరియు ఐటీడీఏ (xణూ)లను ఆర్థికంగా, పరిపాలనాపరంగా బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి గారికి ఉమ్మడి వినతిపత్రం సమర్పించారు. ఈ అంశాలపై ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు....

# బీసీ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో కళాశాలల బంధు విజయవంతం

**-కల్వకుర్తి బీసీ జేఏసీ సంఘాలు**

**కల్వకుర్తి జన సముద్రం న్యూస్ జులై 2**





నేడు రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం మరియు బీసీ జేఏసీ పిలుపుమేరకు కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి పట్టణంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక కల్వకుర్తి ఇంటర్ కళాశాలలో మరియు డిగ్రీ కళాశాలను విజయవంతంగా బందు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు విడుదల చేయడంతో పాటు జీవో నెంబర్ 7 ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు బకాయిలు పేరుకుపోవడం వల్ల కళాశాల యజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలో ఇబ్బందులకు గురిచేయడం వల్ల విద్యార్థులు పై చదువులకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు.దానితోపాటు చాలా వరకు విద్యార్థులు రాష్ట్రంలో ప్రభుత్వం నుండి అందే స్కాలర్షిప్ లతో చదువుకునే వారు ఉంటారు వారికి రాష్ట్రప్రభుత్వం నుంచి సమయానికి స్కాలర్షిప్లు రాక మధ్యలోనే విద్యను ఆపేసే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేసారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యాశాఖ పైన చిత్తశుద్ధి ఉంటే కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తుకి భరోసా నింపాలని బీసీ జేఏసీ కల్వకుర్తి డిమాండ్ చేసింది.అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలను కాపాడవలసిన బాధ్యత ఉన్న రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను తగ్గిస్తానని చెప్పడం సరైనది కాదని, వెంటనే రాష్ట్రంలో మెగా డీఎస్సి ని నిర్వహించాలి, గురుకుల పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యావ్యవస్థని పటిష్టం చేయాలని బీసీ జేఏసీ కల్వకుర్తి తరపున రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి అధ్యక్షులు మేకల రాజేందర్,బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గొడుగు భాను చందర్,సురేష్ మోడీ, గణేష్,ఇస్లావత్ శివ నాయక్, శ్రీకాంత్,నవీన్, బి శివ,సామ్రాట్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దామెర--కొత్తపల్లి బీటీ రోడ్డు పూర్తి.. ఓపెన్ జిమ్ సెంటర్ మంజూరు

**మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో రూ.3.49 కోట్ల రోడ్డు, రూ.5 లక్షల జిమ్ పనులు**

**ఎల్కతుర్తి జులై 02 (జనసముద్రం)**





హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామం నుంచి భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామం వరకు రూ.3.49 కోట్ల వ్యయంతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాయి.అదేవిధంగా రూ.5 లక్షలతో ఓపెన్ జిమ్ సెంటర్ కూడా నిర్మాణం పూర్తి చేసుకుంది.దామెర కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కడారి సుధీర్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవతో ఈ అభివృద్ధి పనులకు నిధులు మంజూరై వేగంగా పూర్తయ్యాయని తెలిపారు.గతంలో గ్రామ అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదని, మంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన పనులకు నిధులు కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. దామెర--కొత్తపల్లి బీటీ రోడ్డు పూర్తికావడంతో స్థానిక ప్రజల రాకపోకలు సులభతరమయ్యాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలు కూడా గ్రామ ప్రజలకు అందుతున్నాయని చెప్పారు. గ్రామంలో మిగిలిన సమస్యలను కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గ్రామ ప్రజల తరఫున వార్డు సభ్యులు కడారి రమేష్, సాతూరి కుమార్, స్వామి, రోడ్డ మౌనిక, చిట్యాల సుస్మిత కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా వస్పుల మానయ్య

**●మానయ్య ను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు**

**జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**



రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా ఎన్నికైన వస్పుల మానయ్య ను ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్,మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు ఘనంగా సన్మానించి వారిని అభినందించి శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ సందర్భంగా శాలువా కప్పి వారిని సత్కరించి,ఆయన పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో మానయ్య సమర్థవంతంగా పనిచేసి పార్టీకి ఆయన ఆ పదవికి మంచి పేరు తీసుకురావాలని కేశవులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గుర్రం కేశవులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న నాయకులకు అధిష్టానం తగిన గుర్తింపు ఇస్తుందన్నారు.జిల్లా కార్యదర్శిగా వస్పుల మానయ్య నియామకం పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. నూతన బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తూ జిల్లా వ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.మానయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ ఆశయాలను అనుగుణంగా కార్యకర్తలందరినీ కలుపుకొని పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు కృషి చేస్తానని,పార్టీ బలోపేతమే తన ప్రధాన లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో 10వ వార్డ్ కౌన్సిలర్ కోగూరి అనిత శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ మంగ్లీ రాములు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్,శ్రీను నాయక్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి మండల ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి మెరిట్ విద్యార్థులకు సన్మానం

**-నగదు బహుమతుల ప్రదానం**

**-గొడుగు పరమేష్**

**కల్వకుర్తి జన సముద్రం న్యూస్ జూలై 2**





నాగర్‌కర్నూల్ జిల్లా,తర్నికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జెడ్పిహెచ్ఎస్ లో ఈరోజు కల్వకుర్తి మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ ఆధారంగా సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఎంపికైన మండల టాపర్ కల్వకుర్తి జెడ్పి గర్ల్స్ హై స్కూల్ కి చెందిని కె శివాని కి 10000 రూపాయల నగదు బహుమతి మరియు ప్రశంసాపత్రం మరియు జ్ఞాపిక అందజేసి అభినందించారు.అలాగే మండల్ 2 టాపర్ జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ కల్వకుర్తి విద్యార్థిని బి సాయి చందన కి 5000 నగదు బహుమతి మరియి ప్రశంసా పత్రం మరియు జ్ఞాపికతో సత్కరించడం జరింగింది అలాగే మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాల మెరిటీ విద్యార్థులకు 2000 నగదు బహుమతి తో పాటు జ్ఞాపిక మరియు ప్రశంస పత్రం తో సత్కరించడం జరిగింది

విదార్థుల తల్లిదండ్రుల తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుల కు జ్ఞాపిక తో సత్కరించడం జరిగింది ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముఖ్య అతిథులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నిర్వాహకుడు గొడుగు పరమేష్ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని,అలాంటి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.భవిష్యత్తులో కూడా ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి మరింత మంది విద్యార్థులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని చెప్పారు.విద్యార్థుల విజయాల్లో ఉపాధ్యాయుల అంకితభావం,తల్లిదండ్రుల త్యాగం ఎంతో కీలకమని,సమాజంలోని ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు,విద్యాశాఖ

అధికారులు,ప్రధానోపాధ్యాయుల,ఉపాధ్యాయులు,ప్రజాప్రతి నిధుల,తల్లిదండ్రులు,విద్యార్థులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని విజేతలను అభినందించారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం సమర్థవంతంగా చేపట్టాలి,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 2, 2026: మంచిర్యాల**





జిల్లాలో చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలోని 191వ పోలింగ్ కేంద్రాన్ని మండల తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి సందర్శించి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై బూత్ స్థాయి అధికారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, పంపిణీ చేసిన ఫారాలను వివరాలు నమోదు చేసిన తర్వాత సంబంధిత ఓటరు నుండి తిరిగి తీసుకొని బి.ఎల్.ఓ. యాప్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలలో వివరాలు నమోదు చేయడంపై ఓటర్లకు అవగాహన కల్పించాలని, బూత్ స్థాయి ఏజెంట్ల సహకారంతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం చెన్నూర్ లోని ఎం.ఎల్.ఎస్. పాయింట్ గోదామును పౌరసరఫరాల శాఖ అధికారులతో కలిసి తనిఖీ చేసి ధాన్యం లోడింగ్, పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. గోదాము నుండి ధాన్యం లోడింగ్, పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని, వీలైనంత త్వరగా డీలర్లకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం తరలింపులో జాప్యం కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పర్యవేక్షించాలని స్టేజ్ 2 గుత్తేదారు, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై మెరుపు దాడి చేసిన ఎస్ ఐ టి. యయాతిరాజు

**జనసముద్రంన్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



అశ్వరావుపేట మండలం వినాయకపురం గ్రామంలో సాయంత్రం సుమారు ఐదు గంటల సమయంలో వినాయకపురం గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం పై అశ్వరావుపేట ఎస్సై యయాతి రాజు మరియు సిబ్బంది మెరుపు దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రెండు మోటార్ సైకిళ్ళు మరియు నగదు 5,500/- స్వాధీనపరచుకొని కేసు నమోదు చేయడం జరిగింది. ఎస్సై మాట్లాడుతూ పేకాట, కోడిపందాలు వంటి జూదాలు నిర్వహిస్తే కఠినమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజలు జూదం సంబంధించిన సమాచారాన్ని ఎఋశ్రీ 100 కి కాల్ చేసి సమాచారం అందించగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఏపీటిడబ్ల్యూఆర్ పాఠశాలలో పోలీసుల అవగాహన కార్యక్రమం

**•డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై విద్యార్థులకు సూచనలు**

జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూలై 2

అల్లూరి జిల్లా



కొయ్యూరు ఏపీటిడబ్ల్యూఆర్ పాఠశాలలో గురువారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సిఐ బి. శ్రీనివాసరావు, మంప ఎస్ఐ ఎస్. శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా మాదక ద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం వల్ల వ్యక్తి, కుటుంబం, సమాజంపై కలిగే తీవ్రమైన దుష్పరిణామాలను వివరించారు. డ్రగ్స్‌కు బానిసైతే విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు దెబ్బతిని జీవితమే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రతి విద్యార్థి బాధ్యతగా వ్యవహరించాలని, ఎక్కడైనా డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.రోడ్డు భద్రతపై మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించడం ద్వారా ప్రమాదాల సమయంలో ప్రాణాలను రక్షించుకోవచ్చని తెలిపారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదని స్పష్టం చేశారు.సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్, అనుమానాస్పద లింకులు, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు ఎవరికీ వెల్లడించరాదని సూచించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, తప్పుడు ప్రచారాలు, ఫేక్ న్యూస్, అసభ్యకర పోస్టులను షేర్ చేయకుండా అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు వివరించారు.

మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించిన అధికారులు, మహిళల పట్ల గౌరవప్రదంగా ప్రవర్తించాలని, ర్యాగింగ్, వేధింపులకు దూరంగా ఉండాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను వెంటనే సంప్రదించాలని చెప్పారు.విద్యార్థులు విద్యనే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని క్రమశిక్షణతో చదువుకోవాలని, మంచి నైతిక విలువలను అలవరచుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవిస్తూ దేశానికి ఆదర్శ పౌరులుగా ఎదగాలని అధికారులు పిలుపునిచ్చారు. యువత తమ శక్తిని సమాజ అభివృద్ధికి వినియోగించి నేరరహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొనగా, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవ సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు.

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.



ప్రజాపాలన ప్రగతి నివేదిక బస్సు యాత్ర ముగింపు సందర్భంగా కల్వకుర్తిలో నిర్వహించనున్న విజయోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించనున్న సభకు వెళ్లే ర్యాలీని వారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన బస్సు యాత్రకు విశేష స్పందన లభించిందన్నారు. యాత్ర ముగింపు సందర్భంగా జరిగే విజయోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ భారీ బహిరంగ సభకు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరుకానున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ మండ్లి రాములు, జిల్లా కార్యదర్శి మానయ్య, మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఖాదర్ ఖాద్రి, కాలే మల్లయ్య, వెంకట్ రెడ్డి, శ్రీధర్ నాయక్, ఫరీద్, శేఖర్ గౌడ్, కరీం, దేవరశెట్టి మహేష్, శ్రీను నాయక్, మహేష్, రాఘవేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సందర్శించిన ఆర్‌జేడీ, డీఈఓ.

జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 2.



పినపాక మండలంలోని జానంపేట తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ప్రాంతీయ సంయుక్త విద్యా సంచాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారి సందర్శించారు. వారిని మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, బోధన అభ్యాసన ప్రక్రియ, విద్యార్థుల అభ్యాస నైపుణ్యాలు, హాజరు శాతం, మౌలిక వసతులు, పాఠశాల నిర్వహణ, పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టుల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి, చదవడం, రాయడం, లెక్కలు చేయడంలో వారి ప్రగతిని తెలుసుకున్నారు.నాణ్యమైన విద్యే లక్ష్యంగా జరిగిన సమీక్షా సమావేశంలో ప్రాంతీయ సంయుక్త విద్యా సంచాలకులు మాట్లాడుతూ, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు వెనుక ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించడమేనని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు వినూత్న బోధనా పద్ధతులు, డిజిటల్ క్లాస్ రూమ్‌లను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించాలని సూచించారు. మౌలిక వసతులపై డిఈఓ మాట్లాడుతూ పాఠశాలలో సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని వంట సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థుల అభ్యాస ఫలితాలు మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఉపాధ్యాయులకు మార్గదర్శకాలు అందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జానంపేట గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, సీఆర్‌పీలు, గ్రామ పెద్దలు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్, సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధికారుల సందర్శనతో పాఠశాలలో నూతన ఉత్సాహం నెలకొందని ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలిపారు.

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజ్ ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 2, 2026:





ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజ్ ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని వేమనపల్లి మండలం గొర్లపల్లి, వేమనపల్లి, నీల్వాయి గ్రామాలలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడికి ఓటు హక్కు కల్పించే విధంగా ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా 2002 సంవత్సరంలో ఓటు హక్కు కలిగిన వారి కుటుంబ సభ్యులను అనుసంధానం చేస్తూ ప్రస్తుత సవరణ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మరణించిన, గ్రామం వదిలి వెళ్ళిన ఓట్ల తొలగింపు, 2 అంతకంటే ఎక్కువ ఎపిక్ కార్డులు కలిగిన వారు ఒకే కార్డు ఉండేలా చూడాలని తెలిపారు. ఆన్లైన్ లో సైతం ఎన్యుమరేషన్ ఫారం నింపవచ్చని తెలిపారు. ఓటర్లకు అందించిన ఎన్యుమరేషన్ ఫారం నింపేందుకు బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువత, చదువుకున్న వారు సహాయం అందించాలని, ఒకరు ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే కలిగి ఉండేలా క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు నింపిన తరువాత సేకరించి బి ఎల్ ఓ యాప్ లో డిజిటలైజ్ చేయాలని సూచించారు. అనంతరం నీల్వాయి లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు తరగతి గదులు, వంటశాల పనులను సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 125 పని దినాలతో వి.బి.జి. రామ్‌జీ పథకం పనులకు శ్రీకారం

జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది జూలై 2



అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలో వి.బి.జి. రామ్‌జీ పథకం పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కొయ్యూరు గ్రామ పంచాయతీలో ఎంపీడీవో ప్రసాదరావు, ఏపీవో అప్పలరాజు, వి.ఆర్.పీ. కృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రసాదరావు మాట్లాడుతూ, గతంలో ఎం.జీ.ఎన్.ఆర్.ఈ.జి.ఏ. పథకం కింద అమలైన ఉపాధి హామీ కార్యక్రమం ఇకపై వి.బి.జి. రామ్‌జీ పథకం పేరుతో కొత్త చట్టం, నూతన మార్గదర్శకాల ప్రకారం అమలవుతుందని తెలిపారు. పథకంలోని నిబంధనలను ఉపాధి కూలీలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.గతంలో 100 రోజులుగా ఉన్న ఉపాధి పనిదినాలను కొత్త విధానంలో 125 రోజులకు పెంచినట్లు పేర్కొన్నారు. దీనివల్ల గ్రామీణ కార్మికులకు మరింత ఉపాధి లభించి, వారి జీవనోపాధి మెరుగుపడుతుందని చెప్పారు. అలాగే గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూడా ఈ పథకం దోహదపడుతుందన్నారు.

గ్రామ పంచాయతీ తీర్మానాల ఆధారంగా స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టే అవకాశం కల్పించారని తెలిపారు. పనుల్లో పారదర్శకత కోసం జియో ట్రాకింగ్, బయోమెట్రిక్ హాజరు వంటి ఆధునిక విధానాలను అమలు చేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, గ్రామస్థులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బహుమతుల పంపిణీ

పుల్లలచెరువు జూలై 3

( జనసముద్రం న్యూస్ )



మొహరం పండుగ వేడుకల్లో వేషధారణలు గావించి ప్రజలను మెప్పించిన పలువురికి గురువారం నాడు బహుమతుల పంపిణీ కార్యక్రమం జరిగింది. మొహరం పండుగను పురస్కరించుకొని పీర్లను నిలబెట్టిన రోజున పుల్లలచెరువుకు చెందిన పలువురు యువకులు వేషధారణలతో ప్రజలను విశేషంగా ఆకట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారికి పుల్లలచెరువు కు చెందిన పెద్దలు గురువారం నాడు ఐ. కాసిం ఆధ్వర్యంలో బహుమతులను పంపిణీ చేయడం జరిగింది. అలాగే ప్రతి సంవత్సరం యువకులు మొహర్రం వేడుకల్లో విశేష సంఖ్యలో పాల్గొని, చిత్ర విచిత్ర వేషధారణలతో ప్రజలను అలరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొర్లకుంట జానకి రఘు, గోపవరపు గురునాథం, కొత్త చిన్న, షేక్ బాజీ, దూదేకుల కాశింవలి తదితరులు పాల్గొన్నారు.

# సీ.ఎం.ఆర్, డెలివరీ ప్రక్రియ వేగవంతం చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 02, 2026: మంచిర్యాల



జిల్లాలోని రైస్ మిల్లర్లు 2025-26 రబీ సీజన్ సంబంధిత ధాన్యం సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) ఛాంబర్ లో పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి బ్రహ్మ రావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి రైస్ మిల్లర్లతో సీఎంఆర్ డెలివరీ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ 2025-26 ప్రస్తుత రబీ సీజన్ సంబంధిత సీఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలని, 2024-25 రబీ, 2025-26 ఖరీఫ్ సీజన్ల సంబంధిత ధాన్యం సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ కార్యాచరణ రూపొందించాలని, మిషన్ కె 100 లో భాగంగా సిఎంఆర్ డెలివరీ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 15 వ తేదీలోగా ధాన్యం వేలానికి సంబంధించిన బకాయిలను 100 శాతం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు

## కుక్కునూరులో ఘనంగా “వికసిత్ భారత్ అభియాన్” కార్యక్రమం





కుక్కునూరు, జూలై 2, 2026

జనసముద్రం ప్రతినిధి మణికంఠ

పోలవరం నియోజకవర్గంలోని కుక్కునూరు మండల కేంద్రంలో “వికసిత్ భారత్ అభియాన్” వి బి జి రామ్ జి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను గ్రామీణ ప్రజలకు చేరవేయడం, ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూడడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు ములిశెట్టి నాగు, బిజెపి ధార్మిక సెల్ శాఖ కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మణ చార్యులు, జనసేన మండల అధ్యక్షుడు ములిశెట్టి యుగంధర్ పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల సమర్థ అమలు, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

అలాగే గ్రామీణ ఉపాధి, నీటి సంరక్షణ, వ్యవసాయ మౌలిక వసతుల అభివృద్ధి, శాశ్వత ఆస్తుల సృష్టి వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పోలవరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీబీజీ--రామ్‌జీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



పుల్లలచెరువు, జూలై 2 (అక్షరభూమి ) వీ బీ జీ--రామ్‌జీ (ఉపాధి హామీ) పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పుల్లలచెరువు ఎంపీడీఓ మరియదాసు కోరారు. గురువారం మండలంలోని సుద్దకురవ తండాలో వీబీజీ--రామ్‌జీ పథకం కింద చేపట్టిన ఇంకుడు గుంతల తవ్వకం పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మరియదాసు మాట్లాడుతూ గతంలో 100 రోజులుగా ఉన్న ఉపాధి హామీ పనిదినాలను ప్రస్తుతం 125 రోజులకు పెంచినట్లు తెలిపారు. అలాగే కూలీల దినసరి వేతనాన్ని రూ.307 నుంచి రూ.312కు పెంచినట్లు తెలిపారు. ఈ పథకం కింద 4 ప్రధాన కేటగిరీలలో మొత్తం 318 రకాల అభివృద్ధి పనులను చేపట్టే అవకాశం ఉందని వివరించారు. జల సంరక్షణ, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, జీవనోపాధి అభివృద్ధి, విపత్తుల నిర్వహణ వంటి విభాగాల్లో వివిధ పనులు చేపట్టి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కూలీ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉపాధితో పాటు గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ మాజీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, సీనియర్ నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి, ఏపీవో మోషే, ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్‌గా మార్చాలి: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడి కు ఒంటిమిట్ట జెడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి వినతి







ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 2:

రాజంపేట నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం రేణిగుంట విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయం (ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్) గా అప్‌గ్రేడ్ చేయాలని ఒంటిమిట్ట జెడ్పీటీసీ అద్దలూరు ముద్దు కృష్ణారెడ్డి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశానుసారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిని కోరారు. రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్

చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశాల మేరకు బుధవారం గాలివీడు నందు కేంద్ర మంత్రిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల ఇబ్బందులను ఆయనకు వివరించారు.

### గల్ఫ్ కార్మికులకు ఎంతో ఉపయుక్తం

రాజంపేట నియోజకవర్గం నుండి వేలాది మంది ప్రజలు ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలలో నివసిస్తున్నారని ముద్దు కృష్ణారెడ్డి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం వీరంతా గల్ఫ్ దేశాలకు వెళ్లాలన్నా, తిరిగి రావాలన్నా పొరుగు రాష్ట్రాల్లోని అంతర్జాతీయ విమానాశ్రయాలపై ఆధారపడాల్సి వస్తోందని, దీనివల్ల తీవ్ర ఆర్థిక భారంతో పాటు సమయం వృథా అవుతోందని వివరించారు. రేణిగుంట విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదా కల్పించి, గల్ఫ్ దేశాలకు విమాన రాకపోకలు పెంచితే ఈ ప్రాంత ప్రజలకు, ముఖ్యంగా కార్మికులకు ఎంతో మేలు జరుగుతుందని విన్నవించారు.

### కేంద్ర మంత్రి సానుకూల స్పందన

జెడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి గారు వివరించిన సమస్యలపై కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందించారు. రాజంపేట నియోజకవర్గ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఈ విషయాన్ని పరిశీలించి, రేణిగుంట విమానాశ్రయ విస్తరణ మరియు అంతర్జాతీయ సర్వీసుల పురోగతిపై తగు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

## మొగల్తూరు లో బైండోవర్ కేసు నమోదు

మొగల్తూరు, జూలై 2 జనసముద్రం

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పాతపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తిపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి. వాసు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో కొంతకాలంగా సదరు వ్యక్తి వరుసగా పేకాటకు పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నట్లు పోలీసుల నిఘాలో తేలిందన్నారు. ఈ నేపథ్యంలో అతనిపై నిరంతర నిఘా ఉంచి, ముందస్తు చట్టపరమైన చర్యల్లో భాగంగా బైండోవర్ కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

శాంతిభద్రతలకు భంగం కలిగించే కార్యకలాపాలు, పేకాట వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఎస్సై జి. వాసు హెచ్చరించారు. ప్రజలు చట్టాలను గౌరవించి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# జూలై 7న జరిగే

## ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జూలై 2;**

ఈనెల 7న విజయవాడలో జరిగే ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోటిదాసు పోరుమామిళ్ల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో నేడు నరసరావుపేట నందలి అవ్వారి భవన్నారాయణ భవన్లో జరిగిన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ సమావేశంలో వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గడచిన రెండేళ్లలో మున్సిపల్ కార్మికుల సమస్యలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయన్నారు. కార్మికులు పరికరాల కొరత తీవ్రంగా ఉందన్నారు. ఈ వర్షా కాలంలో పని భారం అధికమౌతుందని చనిపోయిన రిటైర్డ్ అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు సంప్రదాయంగా వొచ్చే పనుల కల్పన ఈ ప్రభుత్వంలో రెండేళ్లుగా జరగడం లేదన్నారు. డైలీ వేజ్ కార్మికులకు అడిట్ అబ్జెక్షన్లతో 5 నెలలైనా వేతనాలు అందడం లేదని వారి జీవనం దుర్భరంగా మారిందన్నారు. వీటిపై క్షేత్ర స్థాయి నివేదికలు తెప్పించుకొని ప్రజారోగ్యం పారిశుద్ధ్య సేవలు మెరుగు పర్చాలని పదే పదే వినతులు,ఆందోళనలు చేసినా చీమ కుట్టినట్టైనా ఈ ప్రభుత్వానికి లేదన్నారు. సంక్షేమ పథకాలు



మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ ఆఫీసు సిబ్బందికి వర్తింపజేయాలని వారి డిమాండ్ చేశారు. రెగ్యులర్ కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలైన బిఏలు, ఇంక్రిమెంట్లు, సరెండర్ లీవులు సత్వరం విడుదల చేయాలని, మున్సిపల్ రంగంలో పిపిపి విధానంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని తెచ్చి పనుల పర్యవేక్షణ నిర్వహణ థర్డ్ పార్టీకి అప్పజెప్పడం మున్సిపల్ నిబంధనలకు విరుద్ధమని తక్షణం ఈ విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. జిల్లాలోని మున్సిపల్ కార్మిక వర్గం పెద్ద ఎత్తున విజయవాడ ధర్నా చౌక్లు జూలై ఏడున తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ.. ప్రజారోగ్యం పారిశుద్ధ్య సేవలకై మున్సిపల్ బడ్జెట్లో 40% నిధులు ఖర్చు చేయాలని నిబంధన ఉంటే ఆమెరకు నిధులను ఖర్చు చేస్తున్నట్టు బిల్లులు పెడుతున్నారు తప్ప ఎక్కడ పరికరాల కొరత మరియు వాహనాల రిపేర్లు చేయించడం లేదని ఆఖరికి చీపుర్లు కూడా కార్మికులే సొంత డబ్బులతో కొనుక్కొని విధులు నిర్వహిస్తున్నారన్నారు. మున్సిపల్ స్థలాల్లో కార్మికులకు ఇండ్లు నిర్మించి ఇవ్వాల్సిన ప్రభుత్వం ఆవైపు ఆలోచించడం లేదన్నారు. ఇంజనీరింగ్ వర్కర్స్ పార్క్ కూలీలకు స్కూల్ స్వీపర్లకు కనిస వేతనాలు 26వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కోటి దాసు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు దీనమ్మ, జక్రం డేవిడ్, కొండమ్మ, రాంబాబు, రాజా, రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జెకె పల్లి గ్రామంలో మొహరం సందర్భంగా దళితుల పైన దాడి

**జనసముద్రం న్యూస్ అమడుగురు 02/07/2026**

సత్యసాయి జిల్లాఆమడగూరు మండలంలో జేకేపల్లి గ్రామంలో బుధవారం రోజు మొహరం పండగ సందర్భంగా జేకేపల్లి ఎస్సీ కాలనీకి చెందిన 150 కుటుంబాల మాదిగలు మొహరం సందర్భంగా పిల్లలు పెద్దలుఉత్సాహంతో దప్పు వాయిదాలతో అల్లాహు తొక్కుతుండగా కొంతమంది పెత్తందారులు అగ్రవర్ణాల వాళ్ళు మాదిగలపై అనుచిత వ్యాఖ్యలు చేసి కులము పేరుతో దూషించి మీతో ఇదే గుండంలో వేస్తే ఏమవుతుందని అహంకార భావంతో అవలీల మాటలు మాట్లాడి మహిళలను కించపరిచే విధంగా అవమానకరంగా మాట్లాడి మీరు మా దగ్గర పనికి రాకపోతే మీకు పూట గడవడానికి కష్టం అలాంటి మీకు పెత్తనం ఎందుకు ఇంత ఆర్భాటాలు ఎందుకు అని కొంతమంది పెత్తందారులు 200 మందితో 30 మంది పై దాడి చేశారు అదేవిధంగా మండల ఎస్సై మల్లికార్జున రెడ్డి ఆశ్రయించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సారు ఊరు వాళ్లను పిలవనంపి కాలనీ వాళ్ళని స్టేషన్ కి పిలవనంపి స్టేషన్ సమక్షంలో ఇరువర్గాలను మందలించి మొహరం ని స్టాప్ చేపించారు కానీ కొంతమంది రాజకీయ లీడర్లు రాజకీయాలు ఉపయోగించి మొహరాన్ని తిరిగి స్టార్ట్ చేశారు కావున



అటువంటి వారిపైన చర్య తీసుకోవాల్సిందిగా పోలీసు వారిని మాదిగ జాతి కుటుంబీకులు ఎస్సై గారికి తెలియజేశారు ఎటువంటి పర్మిషన్ ఇవ్వకపోగా దౌర్జన్యాలతో పోలీసు వ్యవస్థను కూడా లెక్కచేయకుండా వారి మొహరం పండుగ అర్భటాలు యధావిధిగా కొనసాగిస్తున్నారు కావున ఎస్సీ కాలనీకి సంబంధించిన 120 కుటుంబాలకు పోలీసు వ్యవస్థ అండ ఎప్పుడు ఉండాలని వారి ఆధీనంలో మొహరం నడిపించాలని



మాదిగలు తెలియజేశారు కానీ కొంతమంది జెకె పల్లి రాజకీయ లీడర్లు ఏమవుతుందిలే పోలీస్ వారు గవర్నమెంట్ ఉండగా భారీ మాదిగలు కాబట్టి వారికి రాజకీయ అండదనులు ఎవరు సపోర్ట్ ఉండదని ఏమీ కాదులే అని మొహరం యధావిధిగా కొనసాగించారు వీరి అందరి పైన కఠినమైన చర్యలు తీసుకొని పోలీసు వారు వారి పైన కేసులు నమోదు చేయాలని మాదిగలను ఇప్పుడైనా గుర్తించి వారి మనోభావాలు దెబ్బతీయకుండా పోలీసు వ్యవస్థ కాపాడాలని జెకె పల్లి ఎస్సీ కాలనీ సంబంధించిన 120 కుటుంబాల మాదిగలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎస్ఐకి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు

## ఎరువులు, పెట్రోల్--డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి: తెలంగాణ రైతు సంఘం

**ఎల్కతుర్తి జులై 02(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా భారీగా పెరిగిన ఎరువుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని తెలంగాణ రైతు సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలతో రైతాంగంపై అధిక భారం పడుతూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.పంటల బీమా పథకాన్ని తక్షణమే అమలు చేయాలని, యూరియా యాప్ను తొలగించాలని ఆయన కోరారు. ధరల పెరుగుదల కారణంగా రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు



ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా మండల పరిధిలో నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై వ్యవసాయ అధికారులు కఠిన చర్యలు తీసుకుని పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు.రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టేముక్కుల మనోహర్ రావు, మండల రైతు సంఘం ఉపాధ్యక్షులు ఇంజాల పోచయ్య, పిన్ రెడ్డి మోహన్ రెడ్డి, బోయినపల్లి స్వామి రావు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సందర్శించిన డిఐజి మాధవి



**నరసాపురం జూలై 2 జనసముద్రం**

స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి ఎన్ మాధవి గురువారం సాయంత్రం నరసాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించారు. సబ్ రిజిస్టర్ మట్టా జీవన్ బాబు హెడ్ క్లర్క్ నిరంజన్ ఆమె స్వాగతించి పుష్ప గుచ్ఛంతో సత్కరించారు. డీఐజీ కొన్ని రికార్డులను పరిశీలించారు.

## 2వ వార్డు లో జరిగిన "సర్" ప్రోగ్రాం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, జూలై 2;**

మాచర్ల పట్టణంలోని 22వ వార్డ్ లో "సర్" (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటర్ వెరిఫికేషన్ ప్రోగ్రాం గురువారం జరిగింది. ఈ ప్రోగ్రామ్ లో బిఎల్వో - బిఎల్ఏ లతో పాటు క్లస్టర్-3 మరియు



మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు కలిసి పాల్గొన్నారు.

## పేదలకు చేయూత.. విద్యార్థులకు ప్రోత్సాహం.. గోపాల్ గౌడ్ సేవా కార్యక్రమాలు

**చింతపల్లి, జూలై 2 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి.**

చింతపల్లి మండలం గోడకొండ్ల మాల్వీటి నగర్కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గోపాల్ గౌడ్ జన్మదిన వేడుకలు గురువారం సేవా దృక్పథంతో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకలను కేవలం కేక్ కట్ చేయడం, శుభాకాంక్షలు స్వీకరించడానికే పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే పలు సేవా కార్యక్రమాలు చేపట్టి తన సామాజిక బాధ్యతను చాటుకున్నారు.

జన్మదినాన్ని పురస్కరించుకుని చింతపల్లిలోని లైఫ్ స్టార్ హాస్పిటల్ను సందర్శించిన గోపాల్ గౌడ్, అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోగులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ వారికి ధైర్యం చెప్పారు.అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్బుక్స్, పెన్సిల్స్ తదితర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యాభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, గోపాల్ గౌడ్ వ్యాపార రంగంలో విజయవంతంగా రాణిస్తూనే ప్రజాసేవలోనూ ముందుంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆయన నిరాడంబరత, సేవాభావం నేటి యువతకు ఆదర్శప్రాయమని కొనియాడారు.జన్మదిన వేడుకల్లో అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని గోపాల్



గౌడ్కు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 2వ వార్డు సభ్యురాలు పాలకూర్ల మమత శంకర్ గౌడ్, 3వ వార్డు సభ్యురాలు విరమల్ల మంజుల శంకర్ గౌడ్, 1వ వార్డు సభ్యుడు దేశిడి నరసింహ గౌడ్, స్థానిక గౌడ సంఘం నాయకులు, యువసేన యూత్ అసోసియేషన్ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బాలినేని



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వినుకొండ, జూలై 2;**

విద్యుత్ ప్రమాదం లో మరణించిన వినుకొండ నియోజకవర్గం ఈపూరు మండలం లోని అగ్నిగుండాల గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త మద్దిరాల పిచ్చయ్య (33) కుటుంబానికి జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ నర్సరావుపేట పార్లమెంటరీ పరిశీలకులు బాలినేని శ్రీనివాసరెడ్డి ఆ గ్రామానికి వెళ్ళి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,లక్ష రూపాయలు (1,00,000) ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని ఇద్దరు బిడ్డల చదువుల విషయం కూడా పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి చదివిస్తానని హామీ ఇచ్చారు. ఆ కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మృతుని కుటుంబానికి అండగా నిలిచినందుకు బాలినేని శ్రీనివాసరెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 3వ రోజు ఉత్సాహంగా సాగిన జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ ప్రక్రియ

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జులై 2;**

నర్సరావుపేట పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ ప్రక్రియ మూడవ రోజు ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్లు, కుక్కర్ల పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

### గత ప్రభుత్వ అప్పులు తీరుస్తూనే సంక్షేమ పాలన: ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వినుకొండ, జూలై 2;**

వినుకొండ పట్టణం జాషువా కళా ప్రాంగణం నందు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించి, 'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్' సాధించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. వినుకొండ నియోజకవర్గంలోని అంగన్వాడీ కేంద్రాలకు ఆధునిక వంట సామగ్రి (ఇండక్షన్ స్టవ్లు, కుక్కర్లు) పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలు ఎంతో ఆదర్శవంతంగా నడుస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ



ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 26 ఏళ్ల విశిష్ట సేవలకు ముగింపు -- నేమలి సింహాద్రికి ఘన పదవీ విరమణ సన్మానం

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూలై 2**

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం, చిట్టెంపాడు గ్రామానికి చెందిన ఎల్ఐసీ ఉద్యోగి నేమలి సింహాద్రి పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 26 సంవత్సరాల పాటు భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ)లో విధులు నిర్వహించిన



ఆయన, నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించి సహోద్యోగులు, ప్రజల ప్రశంసలు అందుకున్నారు.ఉద్యోగ జీవితంలో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే కాకుండా, గిరిజన ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తూ గిరిజన ఉద్యోగుల సంఘం సభ్యుడిగా కూడా చురుకుగా సేవలందించారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు సామాజిక సేవలోనూ ముందుండి అవసరమైన వారికి తన వంతు సహాయం చేస్తూ గ్రామంలో ఆప్యాయత కలిగిన వ్యక్తిగా మంచి గుర్తింపు పొందారు.ఈ సందర్భంగా పలువురు సహోద్యోగులు గ్రామ పెద్దలు, స్నేహితులు మాట్లాడుతూ ఆయన వినయం, సేవా తత్వం, అందరితో కలిసిమెలిసి ఉండే స్వభావం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.సన్మాన కార్యక్రమంలో ఎల్ఐసీ అధికారులు, ఉద్యోగులు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పదవీ విరమణ అనంతరం కూడా ఆయురారోగ్యలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అభినందనలు తెలిపారు.

## నువ్వు ఎంత కష్టపడ్డావో నాకు తెలుసు:
## అఖిల్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పిన నాగచైతన్య



'లెనిన్'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు అఖిల్. మూడేళ్ల తర్వాత వస్తున్న ఈ చిత్రంతో కచ్చితంగా హిట్ అందుకుంటానని ధీమా వ్యక్తం చేశారు. తాజాగా విడుదలైన దీని ట్రైలర్‌పై టాలీవుడ్ హీరోలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ట్రైలర్ అద్భుతంగా ఉందన్న నాగచైతన్య .. ఈ చిత్రం కోసం అఖిల్ ఎంతో కష్టపడ్డారని తెలిపారు."లెనిన్ కోసం నువ్వు (అఖిల్) ఎంత హార్డ్ వర్క్ చేశావో నేను దగ్గర్నుంచి చూశాను. ఈ చిత్రం నీకు గొప్ప విజయాన్ని ఇస్తుందన్న నమ్మకం నాకుంది" అంటూ నాగచైతన్య ఆల్ ది బెస్ట్ చెప్పారు. ట్రైలర్ అదిరిపోయిందన్న ఆది సాయికుమార్.. తమన్ అందించిన మాస్ బ్యాక్‌గ్రౌండ్ చిత్రానికి హైలైట్‌గా నిలుస్తుందన్నారు. జులై 10 ఒక ప్రత్యేకమైన రోజు కానుందని తెలిపారు. హీరో కిరణ్ అబ్బవరం కూడా చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు.మురళీకిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమిది. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. నాగార్జున అక్కినేని, సూర్యదేవర నాగవంశీ నిర్మాతలు. తాజాగా విడుదలైన ట్రైలర్ ప్రస్తుతం ట్రెండింగ్‌లో కొనసాగుతోంది. మహాభారతం స్ఫూర్తితో ఈ చిత్రం రూపొందినట్టు ట్రైలర్ ఆధారంగా తెలుస్తోంది. అఖిల్ మాట్లాడుతూ.. మూడేళ్ల తర్వాత ప్రేక్షకుల ముందుకొస్తున్నందుకు అందరూ క్షమించాలని కోరారు. ఈసారి తానేం చెప్పనని.. తన సినిమానే మాట్లాడుతుందన్నారు.


## ఆ గందరగోళానికి దూరమే ఉత్తమం



"చుట్టూ ఉండే వ్యక్తులు తీసుకునే నిర్ణయాలు, వారి అభిప్రాయాలతో నిండి ఉండే సోషల్ మీడియా.. ఒక వ్యక్తి తన మనసులో ఏముందో కూడా చెప్పలేని పరిస్థితుల్ని సృష్టిస్తుందని అనిపిస్తుంది" అంటోంది సమంత. ప్రస్తుతం 'మా ఇంటి బంగారం'తో థియేటర్లలో సందడి చేస్తోన్న ఆమె ఓ ఇంటర్వ్యూలో సోషల్‌మీడియా గురించి మాట్లాడింది. "సోషల్ మీడియా కారణంగా అసలు మీరు ఎవరు? మీకేం కావాలి అనేది కూడా గుర్తుంచుకోవడం కష్టంగా మారుతుంది. సోషల్ మీడియాలో చూసి ఇతరుల ఆలోచనలు, వారి పక్షపాత ధోరణులు, అభిప్రాయాలను తీసుకుని వాటిని మనవిగా భావించడం చాలా సులభం. కానీ, ఈ గందరగోళం నుంచి దూరంగా ఉండడం చాలా ఉత్తమం. ఆ ఒత్తిడిని దూరం చేసుకోవడానికే నేను కొంత సమయం తీసుకుంటాను. రోజూ కాసేపు మౌనంగా ఉండటం, ధ్యానం చేయడం లాంటివి చేస్తాను" అని చెప్పింది.


## కురుక్షేత్రంలో విశ్వరూపం

"శ్రీకృష్ణుడు అర్జునుడికి ఏం చెప్పినాడో తెలుసా? యుద్ధం కూడా ప్రశాంతంగా సెయ్యాలని! అట్నే సేద్దామా?' అని అడుగుతున్నాడు ఓ చిత్తూరు కుర్రాడి పాత్రలో అఖిల్ అక్కినేని. ఇదంతా 'లెనిన్' చిత్రం కోసమే. మరి అఖిల్ తెరపై చేసిన యుద్ధం ఎలా సాగిందో తెలియాలంటే ఈ నెల 10న ప్రేక్షకుల ముందుకొస్తున్న సినిమా చూడాల్సిందే. అఖిల్ కథానాయకుడిగా... మురళీకిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమిది. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. నాగార్జున అక్కినేని, సూర్యదేవర నాగవంశీ నిర్మాతలు. మంగళవారం ట్రైలర్‌ని వైజాగ్‌లో విడుదల చేశారు. 'చిత్తూరు జిల్లాలో ప్రతి సంవత్సరం ఎంతో బాధ్యతగా 18 రోజులపాటు ద్రౌపదమ్మని కొలుస్తారు. ఈ పవిత్రమైన నేలకున్న ఒకే ఒక్క నిబంధన. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క రక్తపు బొట్టు కూడా ఈ నేలపై చిందకూడదు...' అంటూ నాగార్జున మాటలతో మొదలయ్యే టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మహాభారతం స్ఫూర్తితో ఈ చిత్రం రూపొందినట్టు ట్రైలర్ చాటుతోంది. కురుక్షేత్రంలో ఆఖరిఘట్టం విశ్వరూపం... అంటూ సునీల్ చెప్పే సంభాషణ, ఆ తర్వాత వచ్చే సన్నివేశాలు సినిమాపై మరింతగా ఆసక్తిని రేకెత్తించాయి. ట్రైలర్ ఆవిష్కరణ వేడుకని ఉద్దేశించి అఖిల్ అక్కినేని మాట్లాడుతూ "ఈసారి నేను కాదు... సినిమానే మాట్లాడుతుంది. ఈసారి నన్ను నమ్మండి. మూడేళ్ల తర్వాత ప్రేక్షకుల ముందుకొస్తున్నందుకు అందరూ క్షమించాలి. ట్రైలర్‌కి వచ్చిన స్పందన చూశాక నాకు ఉత్సాహం వచ్చింది" అన్నారు. ఈ చిత్రానికి తమన్ స్వరాలు సమకూర్చారు.




## లైలం బాబు హైలెస్సో

సుధీర్ ఆనంద్ కథానాయకుడిగా... ప్రసన్నకుమార్ కోట దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'హైలెస్సో'. నటాషా సిర్, నక్ష శరణ్ కథానాయికలు. అక్షర గౌడ కీలక పాత్రని పోషిస్తున్నారు. వజ్ర వారాహి సినిమాస్ పతాకంపై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రముఖ నటుడు శివాజీ... ప్రతినాయకుడిగా లైలం బాబు అనే పాత్రని పోషిస్తున్నారు. శివాజీ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఆయన పాత్ర లుక్‌ని విడుదల చేశారు. "శివాజీ కెరీర్‌లోనే అత్యంత శక్తిమంతమైన పాత్రని ఇందులో చేస్తున్నారు. ఆ పాత్ర లుక్ కూడా ప్రత్యేకంగా ఉంటుంది. కథాబలమున్న ఈ సినిమా తెలుగుతోపాటు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ప్రేక్షకుల ముందుకొస్తుంద"ని సినీవర్గాలు చెప్పాయి. మొట్ట రాజేంద్రన్, గెటప్ శ్రీను, బెవర దుహిత శరణ్య తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అనుదీప్ దేవ్, ఛాయాగ్రహణం: సుజాత సిద్ధార్థ్.



## హనీ రోజ్‌కు క్షమాపణలు చెప్పిన వ్యాపారవేత్త..

మలయాళ నటి హనీ రోజ్‌కు వ్యాపారవేత్త చెమ్మనూర్ బహిరంగ క్షమాపణలు చెప్పారు. ఆమెను బాధపెట్టాలనే ఉద్దేశం తనకు లేదని, తనపై పెట్టిన క్రిమినల్ కేసును ఆమె ఉపసంహరించుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఫేస్‌బుక్‌లో పోస్ట్ పెట్టారు.


"హనీ రోజ్‌పై నేను చేసిన వ్యాఖ్యలు ఆమెను, ఆమె కుటుంబాన్ని బాధపెట్టాయని అర్థం చేసుకున్నాను. మనస్ఫూర్తిగా క్షమాపణలు కోరుతున్నాను. దీనికి పూర్తి బాధ్యత తీసుకుంటాను" అని తెలిపారు. ఈ విషయంలో సానుకూలంగా ముందుకు సాగడానికి తాను కట్టుబడి ఉన్నానని చెమ్మనూర్ చెప్పారు. దీనిపై హనీరోజ్ స్పందించాల్సి ఉంది.

'మా ఇంటి బంగారం'.. సమంత ప్రెగ్నెంట్ అని తెలిశాక చేసిన సన్నివేశాలివే..

ఓ జ్యువెలరీ షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చెమ్మనూర్ తనపై లైంగిక భావనలతో కూడిన, అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని హనీరోజ్ ఆరోపించడంతో ఈ వివాదం మొదలైంది. ఈ వ్యాఖ్యలపై ఆమె పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేశారు. "నా లుక్స్‌పై వేసే సరదా జోక్స్, మీమ్స్‌ను నేనూ స్వాగతిస్తా. కానీ, దానికంటూ ఒక హద్దు ఉంటుంది. అసభ్యకరంగా చేసే కామెంట్స్‌ను ఏమాత్రం సహించను" అని ఆమె అన్నారు.



## ప్రళయ్ కాస్త ఆలస్యం!



బాలీవుడ్ కథానాయకుడు రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో ఆదిత్య ధర్ తెరకెక్కించిన చిత్రం 'ధురంధర్ 2: ది రివెంజ్'. 'ధురంధర్' ఫ్రాంచైజీలో భాగంగా రూపొందిన ఈ సినిమా ఈ ఏడాది బాక్సాఫీస్ వద్ద అత్యధిక వసూళ్లు సాధించింది. ఇందులో క్రైమ్ యాక్షన్ సన్నివేశాలతో ప్రేక్షకుల్ని అలరించిన రణ్‌వీర్.. తదుపరి జాంబీ థ్రిల్లర్ 'ప్రళయ్'తో సినీప్రియుల్ని ఆకట్టుకోవడానికి సిద్ధమవుతున్నాడు. ఈ ప్రాజెక్ట్ సెప్టెంబరులో సెట్స్‌పైకి వెళ్లనుందని, ముందు అనుకున్న దానికంటే ఆలస్యంగా ఈ సినిమా షూటింగ్ ప్రారంభించనున్నట్లు సమాచారం. "జై మెహతా దర్శకత్వంలో రూపొందనున్న 'ప్రళయ్' చిత్రీకరణ ద్వితీయార్ధంలో ప్రారంభం కానుంది. షూటింగ్‌లో ఎక్కువ భాగం ఆస్ట్రేలియాలో జరగనుంది. ఇప్పటికే ఈ సినిమా కోసం శారీరకంగా, మానసికంగా సన్నద్ధమవుతున్నాడు రణ్‌వీర్. ఈ చిత్రంలో జాంబీల ప్రపంచానికి జీవం పోయడంలో విజువల్ ఎఫెక్ట్స్ కీలక పాత్ర పోషిస్తాయి. రణ్‌వీర్ ఇప్పటి వరకు చేసిన సినిమాలతో పోలిస్తే ప్రత్యేకంగా నిలుస్తుందీ చిత్రం" అని బాలీవుడ్ సినీ వర్గాలు తెలిపాయి. ముంబయి భవిష్యత్తు విపత్తు నేపథ్యంలో, జాంబీల దాడి సమయంలో ప్రాణాలతో పోరాడే ఒక వివాహిత జంట చుట్టూ ఈ కథ తిరుగుతుందని, భారీ యాక్షన్‌కు భావోద్వేగాలను మేళవించి, జాంబీ జానర్‌లో సరికొత్తగా ఈ సినిమా రూపొందుతున్నట్లు సమాచారం. రణ్‌వీర్ సింగ్ సరసన కథానాయిక కల్యాణి ప్రియదర్శన్ నటించనున్నట్లు బాలీవుడ్‌లో ప్రచారం జరుగుతుంది.



## సుకుమారి షాకిచ్చేది అప్పుడే!

కథానాయకుడు తిరువీర్, ఐశ్వర్య రాజేశ్ జంటగా తెరకెక్కుతున్న సినిమా 'ఓ..! సుకుమారి'. భరత్ దర్శన్ దర్శకుడు. మహేశ్వరరెడ్డి మూలి నిర్మిస్తున్నారు. మంగళవారం ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించింది చిత్రబృందం. జులై 17న ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మేరకు ఓ పోస్టర్‌ను ఆవిష్కరించింది. హీరో.. హీరోయిన్ చేతిని తాకగానే కరెంట్ షాక్ తగిలి ఆకాశంలో వచ్చిన మెరుపు దృశ్యంతో ఈ పోస్టర్ ఆకట్టుకునేలా ఉంది.

# ధర్మవరం గ్రామ దేవతలకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక పూజలు..!



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి, జులై 2;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మమ్మ, శ్రీ అంకాలమ్మ దేవతల ఆలయాల పున: ప్రతిష్టా మహోత్సవం గురువారం కన్నుల పండువగా సాగింది. ఈ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అమ్మవార్లను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేను వేద పండితులు పూర్ణకుంభతో స్వాగతం పలకగా.., గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దుర్గి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ లింగా బ్రహ్మయ్య, కూటమి పార్టీల నాయకులు దుగ్గెంపూడి జానకి రామయ్య, పులి హరి,ఆకుల రామలక్ష్మయ్య, సుబ్బారావు, వాసిరెడ్డి శ్రీనివాసరావు, ఆలయ ధర్మకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మవరం గ్రామ దేవతలకు చిరుమామిళ్ల వెంకట నరసయ్య ( రిటైర్డ్ ఐ జి) దంపతులు ప్రత్యేక పూజలు..!

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జులై 02**
మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మమ్మ, శ్రీ అంకాలమ్మ దేవతల ఆలయాల పున: ప్రతిష్ట మహోత్సవం గురువారం కన్నుల పండువగా సాగింది. ఈ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న చిరుమామిళ్ల వెంకట నరసయ్య దంపతులు పాల్గొని, అమ్మవార్లను దర్శించుకుని, నాలుగు ఇత్తడి కుందులు చేయించి, అమ్మవారికి సమర్పించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గ్రామ పెద్దలు స్వాగతం పలుకుగా.., గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించారు.



ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు , ఆలయ ధర్మకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ప్రయోజనాలకే ప్రాధాన్యత..!
## చంద్రబాబు చారిత్రాత్మక నిర్ణయంపై హర్షం..!





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి, జులై 2;**
ప్రభుత్వ ఉద్యోగుల ప్రయోజనాలకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. 2003 సంవత్సరంలో ప్రభుత్వ నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల్లో కొలువుదీరిన ఉద్యోగులకు పాత పింఛన్ విధానాన్ని అమలు చేస్తూ చంద్రబాబు తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని ఎమ్మెల్యే జూలకంటి అభివర్ణించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జూలకంటి సమక్షంలో 2004 పోలీస్ కానిస్టేబుల్ బ్యాచ్ లోని పలువురు అధికారులు అభినందనలు తెలియజేస్తూ.. మిఠాయిలు పంచుకున్నారు. పోలీస్ కానిస్టేబుల్ సోదర్ల వినతి మేరకు వారి ఉద్యోగాల్లో కలుగుతున్న ఇబ్బందులను ఆనాడు అసెంబ్లీలో ప్రస్తావించడం, సీఎం చంద్రబాబు నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# దేవుడి భూములను కాపాడండి
## కలెక్టరేట్ వద్ద తానేటి వనిత ఆధ్వర్యంలో నిరసన






**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 2 .**
ద్వారకాతిరుమల మండలం, తిమ్మాపురం గ్రామానికి చెందిన దేవుడి భూములను కబ్జాదారుల నుండి కాపాడాలని కోరుతూ, మాజీ హోం మంత్రి, గోపాలపురం నియోజకవర్గ ఇంచార్జీ తానేటి వనిత ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఏలూరు కలెక్టరేట్ వద్ద భారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏలూరు జాయింట్ కలెక్టర్ జేసీ అభిషేక్ గౌడకి వినతి పత్రం అందజేస్తూ, అన్యాక్రాంతమవుతున్న దేవుడి మాన్యాలను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.
దేవుడి భూములను ఆక్రమించి లాభపడుతున్న కబ్జాదారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.
ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాల్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, కైకలూరు ఇంచార్జీ దూలం నాగేశ్వరరావు, ఏలూరు ఇంచార్జ్ మామిళ్ళపల్లిజయప్రకాశ్,గోపాలపురం నియోజకవర్గానికి చెందిన నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, వివిధ స్థాయిల రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

# నిర్ణీత గడువులోగా 'సర్' ప్రోగ్రాం పూర్తి చేయాలి
## ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమీక్ష



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,దుర్గి, జులై 2;**
సర్ ప్రోగ్రాం పై నిర్లక్ష్యం వీడి, ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కూటమి పార్టీల నాయకులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దిశానిర్దేశం చేశారు. గురువారం దుర్గి లోని ఎంపీడీవో కార్యాలయంలో కేడర్ తో సమీక్షించిన ఆయన అధికారులను బూత్ ఇంచార్జులను సమన్వయం చేసుకుంటూ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపీపీ యేచూరి సాయి శంకర్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ లింగా బ్రహ్మయ్య, టీడీపీ మండలాధ్యక్షుడు దుర్గెంపూడి జానకి రామయ్య, గర్నే రమేష్, యాగంటి నరేష్, లింగా రమేష్,సింగు నాగేశ్వరరావు, బీజేపీ అధ్యక్షులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత గ్రామాభివృద్ధే విబి జీ రామ్ జీ లక్ష్యం..!

- సర్వతోముఖాభివృద్ధి, సస్య రక్షణకు ప్రాధాన్యత..!
- పనుల ప్రారంభోత్సవం ఎమ్మెల్యే జూలకంటి..!

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జులై 02**
వికసిత గ్రామాభివృద్దే విబీ జీ రామ్ జీ పథకం యొక్క ముఖ్య లక్ష్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని కోలగుట్ల రోడ్డులోని సుందరమ్మ కుంట వద్ద దేశ వ్యాప్తంగా ప్రవేశపెడుతున్న విబి జీ రామ్ జీ పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా కుంటలో కూలీలతో కలిసి, కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. పలుగు,పార పట్టుకుని గుంటలు తవ్వి, మట్టిని కూలీలకు అందించారు.

**అనంతరం వేదికపై ఆయన మాట్లాడుతూ..**
125 రోజుల పని దినాలతో పాటు మన గ్రామాలను సర్వతోముఖాభివృద్ధితో తీర్చిదిద్దుకునేందకు అనేక సంస్కరణలను కూటిమి ప్రభుత్వం తీసుకొచ్చిందని చెప్పారు.
ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగపర్చుకుని మన గ్రామాలను మనమే అభివృద్ధి చేసుకుందామని వివరించారు. ఎక్కడా ఎటువంటి జాప్యం, అలసత్వం లేకుండా పని దినాలను పూర్తిగా వినియోగించుకుని,ప్రభుత్వలక్ష్యాలనుఅందుకోవాలని పేర్కొన్నారు.



**సర్వతోముఖాభివృద్ధి, సస్య రక్షణకు ప్రాధాన్యత..!**
విబీ జీ రామ్ జీ పథకం ద్వారా కూలీలకు ఉపాధితో పాటు, అన్నీ రంగాల్లో గ్రామాలు అభివృద్ధిని సాదిస్తాయని ఎమ్మెల్యే జూలకంటి వెల్లడించారు. సస్య రక్షణకు అవసరమైనా కుంటలు, చెరువులు, వాగులకు పునర్జీవం పోసుకుంటాయని అన్నారు. గ్రామీణ మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నారు.
అలానే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పచ్చదనంపెంపొందించేందుకుచర్యలుతీసుకోవాలని సూచించారు.
గ్రామాలకు రెండు వైపుల కిలోమీటరు మేర చెట్లను నాటి, వాటిని సంరక్షించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఎంపీపీ యేచూరి సాయి శంకర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ లింగా బ్రహ్మయ్య, సోసైటీ చైర్మన్ కటకం రామారావు, మండల ఇంచార్జీ ఎంపీడీవో ప్రసాద్, ఎపీడి జీవీ సత్యనారాయణ, ఎపివో మల్లికార్జున రావు, టీఏ గోవింద్ నాయక్,





టీడీపీ మండల అధ్యక్షుడు దుర్గెంపూడి జానికిరామయ్య, టీడీపీ నాయకులు శెట్టిపల్లి నరసింహారావు, లింగా రమేష్, గరిణే రమేష్, యాగంటి నరేష్, సింగు నాగేశ్వరరావు, బీజేపీ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, దిగుమర్తి సుబ్బారావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పడవల సూర్యనారాయణ ఆరోపణల్లో వాస్తవం లేదు

**మొగల్తూరు జూలై 2 జనసముద్రం**
మొగల్తూరు మండలం కొత్తట గ్రామంలో జూన్ 28 వ తారీకున మాకు చెందిన ఆర్ఎస్ నెంబర్ 24/3ఎ లో గల 4.06 ఎకరాల పొలంలో జెసిబి సహాయంతో శుద్ధి (చదును) చేసుకునే సమయంలోసరిహద్దుదారుడు పడవల సూర్యనారాయణ ఆయన సతీమణి తమపైకి గొడవకు దిగి మేము దాడి చేసి ఇల్లు కూల్చే ప్రయత్నం చేశామని నమ్మబలికి అక్రమ కేసులు బనాయించారని కొత్తట గ్రామానికి చెందిన మోటుపల్లి రంగారావు, మోటుపల్లి రామకృష్ణ, మోటుపల్లి ధర్మారావులు ఆరోపించారు. గురువారం వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.
జూన్ 28వ తేదీ ఆదివారం ఉదయం జరిగిన సంఘటనపై మొగల్తూరు పోలీసు వారికి ఫిర్యాదు



చేయగా పోలీసు వారు తమ ప్రత్యర్థి పడవల సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించి తమపై అక్రమ కేసు నమోదు చేసి తాము ఇచ్చిన ఫిర్యాదును పరిగణలోనికి తీసుకోకుండా తమకు పోలీసు వారు అన్యాయం చేశారని పేర్కొన్నారు. పడవల సూర్యనారాయణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించి తమపై కేసు నమోదు చేశారని, అదే సమయంలో తాము పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదును పోలీసు వారు స్వీకరించి కేసు నమోదు చేయడంలో తమకు అన్యాయం చేశారని వారు ఆరోపించారు.
తమ సరిహద్దు పొలాల మధ్య జరుగుతున్న సంఘటనపై మోటుపల్లి రాంభాస్కరరావుకు ఎటువంటి సంబంధం లేదని పొలంలో లేని వ్యక్తిని కూడా కేసులో జత పరచడం విడ్డూరంగా ఉందని వారు వాపోయారు. తాము ఎటువంటి గొడవలకు ఘర్షణలకు వాదోపవాదములకు ఎప్పుడు రోడ్డు ఎక్కలేదనిఅటువంటితమనిపడవల సూర్యనారాయణ రోడ్డు ఎక్కించి తమ కుటుంబ సభ్యులను పరువు తీయాలని చూడటం సబాబు కాదని వారు పేర్కొన్నారు. పడవల సూర్యనారాయణ తమ పైన మోటుపల్లి రామ్ భాస్కర్ రావు పైన చేసిన ఆరోపణలు లో వాస్తవం లేదని వారు ఖండించారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రచారం కల్పించాలి
## - శ్రీశైలం దేవస్థానం చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 2:**
కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని శ్రీశైలం దేవస్థాన చైర్మన్ పోతుగుంట రమేశ్ నాయుడు అన్నారు. ఒంటిమిట్ట సమీప మయూర గార్డెన్ లో బుధవారం రాత్రి జరిగిన సమావేశంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు. రమేశ్ నాయుడు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు పథకాల వివరాలు ప్రజలకు చేరవచేలా ప్రచారం చేయాలని, వినియోగదారులు అవసరమైన ఎన్యూమరేషన్ పత్రాలను సక్రమంగా





పూరించగల్గేలా సహాయం చేయాలని సూచించారు. అప్పుడు ప్రజలకు లబ్ధి చేకూర్చేందుకు పథకాల మేరకు అవగాహన శిబిరాలు, కోడ్ ద్వారా నమోదు, డాక్యుమెంటేషన్ వంటి కార్యక్రమాలు చేపట్టాల్సిందన్నారు. వారు కలసికట్టుగా గ్రామీణ ప్రజలకు పథకాల ప్రయోజనాలను వివరించి, అవసరమయ్యేసాయాన్నిఅందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట చెరువు సంఘం చైర్మన్ పాటూరు గంగిరెడ్డి, ఒంటిమిట్ట మండలం బిజెపి మండల అధ్యక్షులు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు, సిద్ధవటం మండలం బిజెపి మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, ఒంటిమిట్ట మండలం బిజెపి మాజీ మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

# 8వ వార్డు లో జరిగిన పారిశుద్ధ్య పనులు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణం, జులై 2:**
మాచర్ల పట్టణం లోని 8వ వార్డులో వార్డు అధ్యక్షులు మద్దిగపు శ్రీనివాస్ రెడ్డి (బుల్ రెడ్డి) ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర – స్వఛ్చాంధ్ర కార్యక్రమంలో భాగంగా సైడ్ కాల్వలు క్లీనింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 86వ బూత్ ఇంచార్జ్ భాగం హనుమంతరావు దగ్గరుండి మున్సిపల్ సిబ్బంది తో సైడ్ కాల్వలు క్లీనింగ్ చేయించటం జరిగింది. ఈ క్లీనింగ్ కార్యక్రమం లో వార్డు సభ్యులు, కార్యదర్శులు కూడా పాల్గొన్నారు.

# లింగాపురం లో ఘనంగా నూతన ఉపాధి హామీ పథకం వీబీ-జీ రామ్ జీ" పనులు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,మాచర్ల మండలం, జులై 2:**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన నూతన ఉపాధి పథకం 'వీబీ-జీ రామ్ జీ' పనులు మాచర్ల మండలంలోని లింగాపురం గ్రామంలో గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కొత్త చట్టం ప్రకారం కూలీలకు ఏడాదికి 125 రోజుల పని కల్పిస్తారు. ఈ సందర్భంగా కూలీలు కొబ్బరికాయలు కొట్టి సంతోషంగా పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మోసు భీమయ్య, గోగు రాంబాబు, గొర్రె వీరయ్య, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహారావు, టి ఏ కిషోర్ మరియు గ్రామ కూలీలు పాల్గొన్నారు. పెరిగిన పని రోజులు తమ కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తాయని కూలీలు ఆనందం వ్యక్తం చేశారు.

# నేడు రెంటచింతలలో జరుగనున్న ప్రజాదర్బార్..!



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, రెంటచింతల, జులై 2:**
మండల కేంద్రమైన రెంటచింతల ఎంపీడీవో కార్యాలయంలో నేడు అనగా 3.7.2026 అనగా శుక్రవారం ఉదయం 10 గంటలకు మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు శాసన సభ్యుల వారి కార్యాలయం గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరింది. అర్జీదారులు వ్యక్తిగత ఆధార్ కార్డు జీరాక్స్ ను అర్జీకి జత చేసి ఫిర్యాదులను అందించాలని సూచించింది.

# వికసిత గ్రామాభివృద్ధే విబి జీ రామ్ జీ లక్ష్యం..! నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, జులై 2 ;**
వికసిత గ్రామాభివృద్దే విబీ జీ రామ్ జీ పథకం యొక్క ముఖ్య లక్ష్యమని అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి అన్నారు. 125 రోజుల పని దినాలతో పాటు మన గ్రామాలను సర్వతోముఖాభివృద్ధితో తీర్చిదిద్దుకునేందకు అనేక సంస్కరణలను కూటిమి ప్రభుత్వం తీసుకొచ్చిందని చెప్పారు. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగపర్చుకొని మన గ్రామాలను మనమే అభివృద్ధి చేసుకుందామని వివరించారు. ఎక్కడా ఎటువంటి జాప్యం, అలసత్వం లేకుండా పని దినాలను పూర్తిగా వినియోగించుకొని, ప్రభుత్వ లక్ష్యాలను అందుకోవాలని పేర్కొన్నారు. విబీ జీ రామ్ జీ పథకం ద్వారా కూలీలకు ఉపాధితో పాటు, అన్ని రంగాల్లో గ్రామాలు అభివృద్ధిని సాధిస్తాయని శివారెడ్డి అన్నారు.



నవులూరి శివారెడ్డి,
ఏపీ అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

# ఉపాధి హామీ పాత చట్టాన్ని పునరుద్ధరించాలి



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 2:**
ఒంటిమిట్ట మండలం వ్యవసాయ కార్మిక సంఘం కడప జిల్లా ఉపాధ్యక్షులు కోనేటి నరసయ్య ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోఏవోకు వినతిపత్రం అందజేయడం జరిగింది.

**ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ**
వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోవడం యాంత్రికరణ పెరగడంతో గ్రామీణ పేదలకు పనులు తగ్గిపోయి తమ ఆదాయాల కంటే ఖర్చులు పెరిగి అప్పుల పాలవుతున్నారు అన్నారు.ఉపాధి నిధులు మన రాష్ట్రానికి కేంద్రం పదివేల కోట్లు ఇవ్వాలని, సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలి మంచినీళ్లు, మజ్జిగ సౌకర్యం కల్పించాలని అన్నారు 30 రోజులు పని చేసిన ప్రతి కుటుంబానికి పనిముట్లు, ప్రతి గ్రూప్ కి టెంటు మెడికల్ కిట్టు ఇవ్వాలన్నారు. ఉపాధి వేతనదారులు ప్రమాదంలో మరణిస్తే వారికి పది లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి, ఫేష్ యాప్ రద్దుచేయాలి, ఫెష్ సిప్పులు ఇవ్వాలి, కుటుంబానికి రూ 200 పని దినాలు, 600 వేతనశీ, ఇవ్వాలన్నారు పని కావాలని దరఖాస్తు చేసుకున్న వారికి పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు, ఎస్ వెంకటసుబ్బయ్య, ఎస్ సాంబయ్య, పిచ్చయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం మహిళా కార్మికుల సమస్యలు పరిష్కరించండి అని వినతి పత్రం సమర్పణ

**జనసముద్రం న్యూస్,గంగవరం,విశాఖపట్నం,జూలై3**

64వ వార్డు గంగవరం పారిశుద్ధ్యం కార్మికుల పని ప్రదేశాల్లో వేధింపులు భరించలేకపోతున్నాం అని జివియంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు శ్రామిక మహిళ అధ్యక్షురాలు బత్తిన మీనాక్షికి వార్డు మస్తర్ పాయింట్ వద్ద వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా సూపర్వైజర్లు ఎక్కువై ప్రతి ఒక్క మహిళ అనే కనీస గౌరవము లేకుండా ఉచ్చ పోయి నికుండ చేస్తున్నారన్నారు. డెత్, రిటైర్మెంట్ పోస్టుభర్తీ చేయాలని కోరారు. మహిళలకు కొన్ని ప్రత్యేక సమయము లో ఉపశమనం కలిగించే విధముగా చూడాలన్నారు. మీనాక్షి మాట్లాడుతూ, మీసమస్య అర్థమయింది డాక్టర్ కిరణ్ కుమార్ ఏ ఎం ఓ హెచ్ దృష్టికి తీసుకెళ్లి మహిళ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నక్క నాగరాజు అధ్యక్షులు గొలగాని అప్పారావు జోన్ కార్యదర్శి పాల్గొన్నారు.

# రోడ్డుపక్కన పేరుకు పోయిన చెత్త తొలగింపు.

**కుందుర్పి, జూలై 2 (జనసముద్రం):**
మండల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా బుధవారం ప్రత్యేక శుభ్రత కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, కాలనీలు, రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులు శ్రమించి తొలగించారు. సేకరించిన చెత్తను ట్రాక్టర్‌లో లోడ్ చేసి డంపింగ్ యార్డుకు తరలించారు.
వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పడం, దోమల వ్యాప్తి మరియు అంటువ్యాధులను నివారించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, గృహ చెత్త, ఎండిన ఆకులు తదితర వ్యర్థాలను వేరు చేసి సేకరించి సురక్షితంగా తరలించారు.
ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతకు ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. ఇంటి చెత్తను రోడ్లపై, కాలువల్లో, ఖాళీ స్థలాల్లో వేయకుండా చెత్త సేకరణ



వాహనాలకు మాత్రమే అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.
స్థానిక ప్రజలు కూడా పారిశుద్ధ్య కార్మికుల కృషిని అభినందించారు. ఎండ, వర్షాన్ని లెక్కచేయకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు వారు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామంలో నిరంతరం ఇలాంటి శుభ్రత కార్యక్రమాలు



నిర్వహించాలని కోరారు.
అధికారులు మాట్లాడుతూ పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని, అందరూ కలిసి స్వచ్ఛమైన గ్రామ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ పరిశుభ్రతతోనే ప్రజల ఆరోగ్యం కాపాడబడుతుందని అధికారులు పేర్కొన్నారు.

# నెల్లూరులో 'కృషి భవన్' ప్రారంభం

- ప్రాథమిక రంగ అభివృద్ధికి మరింత ఊతం
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు, జూలై 2: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన సమావేశ మందిరం 'కృషి భవన్' ను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ప్రారంభించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ఆర్థికాభివృద్ధిలో వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్య, పశుసంవర్ధక రంగాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో ఈ రంగాల వాటా సుమారు 34 శాతం ఉండగా, జిల్లా జనాభాలో దాదాపు 60 శాతం మంది జీవనోపాధి కోసంఈరంగాల పైనేఆధారపడుతున్నారని పేర్కొన్నారు.
రైతులకు ప్రభుత్వ పథకాలు, ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను క్షేత్రస్థాయిలో చేరవేసేందుకు ప్రతి గ్రామం నుంచి ఒక రైతుచాంపియన్ ఫార్మర్గా ఎంపిక చేసే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.
ఈ విధానం ద్వారా రైతులకుమెరుగైన అవగాహన,



శిక్షణ అందుతోందని చెప్పారు.
వ్యవసాయ, ఉద్యానవన, ఏపీఎంఐపీ, పశుసంవర్ధక, మత్స్యశాఖ అధికారులు సమన్వయంతో ఒక బృందంలా పనిచేస్తూ రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని కలెక్టర్ అభినందించారు.
ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ సత్యవాణిని సత్కరించారు.
రైతులకు క్రమబద్ధమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు, వారితో ప్రత్యక్షంగా సమావేశాలు ఏర్పాటు చేసేందుకు 'కృషి భవన్' ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ భవన నిర్మాణాన్ని తక్కువ సమయంలో పూర్తి చేసిన పంచాయతీరాజ్ శాఖ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.





రాబోయే రోజుల్లో ప్రాథమిక రంగంలో వాల్యూ అడిషన్పై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వ పథకాల అమలును మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల దిశానిర్దేశం చేశారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశం

**నెల్లూరు, జులై 2, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
నెల్లూరు తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర అధ్యక్షతన నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.
ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ ఆనం రామనారాయణరెడ్డి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి,ఇంటూరు నాగేశ్వరరావు, కాకర్ల సురేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి , పార్లమెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.
అజెండా సంస్థాగత బలోపేతం:-
కేడర్ భాగస్వామ్యాన్ని పెంపొందించడం, బూత్ స్థాయి కార్యకలాపాలు, అంతర్గత సమన్వయ యంత్రాంగం, నాయకత్వ సమాచార మార్పిడి, సంస్థాగత జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడం. ప్రస్తుతం జరుగుతున్న పార్టీ కార్యక్రమాల సమీక్ష,




ప్రజల సమీకరణ, ఇంటింటికీ ప్రచారం డి టు టి లబ్దిదారులతో మమేకమవ్వడం మరియు పబ్లిక్ ఇన్ట్రాక్షన్ కార్యక్రమాలు.
రెండేళ్ల సుపరిపాలన ప్రభుత్వ కీలక విజయాలు, సంక్షేమ పథకాల పంపిణీ, అభివృద్ధి పనులు, లబ్దిదారుల లభ్యత మరియు క్షేత్రస్థాయిలో పాలనా ప్రభావంపై చర్చ.
ఎస్ ఐ ఆర్ కార్యకలాపాలు సన్నద్ధత ఎస్ ఐ ఆర్ కార్యక్రమాల పై చర్చ, సమన్వయ యంత్రాంగం, సమీకరణ ప్రణాళిక మరియు అమలుకు సన్నద్ధత
స్థానిక సంస్థల ఎన్నికలపై సన్నాహక బూత్ స్థాయి సమన్వయాన్ని బలోపేతం చేయడం, స్థానిక సంస్థాగత లోపాలను గుర్తించడం, సమర్థులైన స్థానిక నాయకత్వాన్ని ఎంపిక చేయడం, ఎన్నికల సన్నద్ధతను మెరుగుపరచడం మరియు క్యాడర్ సమీకరణను మెరుగుపరచడం.
పార్లమెంట్ కార్యవర్గ సభ్యులను మండల పరిశీలకులుగా నియమించుట గురించి
గ్రామ, మండల, నియోజకవర్గ అనుబంధ విభాగాల పటిష్టత గురించి.
రాష్ట్ర పార్టీ ఆదేశం మేరకు మంత్రివర్యులు, పార్లమెంట్ సభ్యులు, పార్లమెంట్ అధ్యక్షులు నియోజకవర్గ పర్యటనలు, సమీక్షల గురించి.
యూనిట్, మండలం, నియోజకవర్గం, పార్లమెంట్ పార్టీ క్యాలెండర్ సమావేశాల గురించి మాట్లాడం జరిగేది.

# గంగ పేరూరు చిన్న చెరువులో ఉపాధి హామీ పనులను ప్రారంభించిన టీడిపి నాయకులు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 2:**
రాజంపేటనియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్‌రాజుఆదేశాలమేరకు, రాజంపేట నియోజకవర్గంలోని ఒంటిమిట్ట మండలం గంగ పేరూరు చిన్న చెరువులో గురువారం వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అజివికా మిషన్‌ను ( 'వి బిజీ రాంజీ ') కార్యక్రమాన్ని ప్రారంభించిన ఒంటిమిట్ట ఏపీవో మరియు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా బొబ్బిలి రాయుడు మాట్లాడుతూ, మన దేశాన్ని 2047 నాటికి ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహత్తర సంకల్పం "వికసిత్ భారత్ 2047"కు గ్రామాలే బలమైన పునాది అని అన్నారు. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన వికసిత్ భారత్ గ్రామ అభియాన్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా ప్రారంభం కావడం చాలా సంతోషం అని అలాగే .
ముఖ్యమంత్రినారాచంద్రబాబు నాయుడు దూరదృష్టి పాలనలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా నిబద్ధతతో, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు అభివృద్ధి దృక్పథంతో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో గ్రామీణాభివృద్ధికి కొత్త దిశను చూపిస్తున్నాయని అన్నారు.



గ్రామాల్లో తాగునీటి సదుపాయాల మెరుగుదల, నాణ్యమైన రహదారుల నిర్మాణం, పరిశుభ్రత, విద్యుత్ సౌకర్యాల విస్తరణ, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు, రైతులకు ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతం, యువతకు ఉపాధినైపుణ్య అవకాశాల కల్పన, డిజిటల్ సేవలను గ్రామస్థాయికి విస్తరించడం, ప్రతి అర్హ కుటుంబానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలని వివరించారు.
గ్రామాలు బలపడితేనే రాష్ట్రం బలపడుతుంది... రాష్ట్రం బలపడితేనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారమవుతుంది" అని పేర్కొంటూ, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏపీఓ శివ శంకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు, కట్టా సుబ్బరాయుడు, రాజనాల రమేష్, ,చంద్రారెడ్డి ప్రజాప్రతినిధులు,అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యా మిత్ర కిట్లు నాణ్యతను పరిశీలించిన అక్షయ్





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 2:**

క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కు చెందిన అక్షయ్ ప్రభుత్వము విద్యార్థులకు పంపిణీ చేస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్ల నాణ్యతను తనిఖీ చేశారు. వారు గురువారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్టాక్ రూమును పరిశీలించారు. స్టాక్ రూంలో గల షూ నాణ్యతను తనిఖీ చేశారు.

ప్రభుత్వం గత విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అందించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్రా నందలి బ్యాగులను, నోటు పుస్తకాలను ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అందించిన బ్యాగులను నోటు పుస్తకాలను పోల్చి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఎమ్ఓ రమేష్ రాజా, ఒంటిమిట్ట ఎంఈఓ డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య, జడ్పీహెచ్ఎస్ ఒంటిమిట్ట ఇన్చార్జి హెచ్ఎం రవీంద్ర కుమార్ ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన వి బి జి రామ్ జి పనులు

**నరసాపురం జులై 02 జనసముద్రం**

ఉఫాది హామీ ఫదకం కి బదులుగా కేద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేసపెట్టినా వి బి జి రామ్ జి ఫదకం ప్రారంబోత్స్వం లో భాగం గా కొప్పరు గ్రామం లో నర్సాపురం నియోజవర్గం ఎమ్మెల్యే. బొమ్మిడి నాయకర్. ఆదేశాల మేరకు. వీబీజీ రామ్ జి.పనులను ప్రారంభించారు. జరిగింది మాజీ సర్పంచ్ నల్లి వరలక్ష్మి జేమ్స్ కూటమి నాయకులు రావూరి సురేష్ కుమార్ ,పోలిశెట్టి బులి సత్యం, ముక్కు బాబురావు, పోలిశెట్టి గణేశ్వర రావు, చినమిల్లి వీరబాబు ,కడలి మసీన్, పీతల సంసోన్, పంచాయతి సెక్రటరీ ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు శ్రామికులకు



రావూరు సురేష్ కుమార్. ఆర్థిక సహాయంతో బిస్కెట్ ప్యాకెట్లు డ్రింక్స్ అందజేసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి
## కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ



**మొగల్తూరు జూలై 02 జనసముద్రం**

కేంద్ర రాష్ట్ర డబుల్ ఇంజన్ ప్రభుత్వాలతో ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి జరుగుతోందని కేంద్ర ఇనుము, ఉక్కు పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. బుధవారం రాత్రి మె గల్తూరు గాంధీ బొమ్మల సెంటర్లో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అధ్యక్షతన నిర్వహించిన కూటమి పాలన రెండు సంవత్సరాల విజయోత్సవ సభలో ఆయన

ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. గత వైసీపీ పాలనలో రాజదాని లేని రాష్ట్రంగా అప్పుల రాష్ట్రంగా తీర్చిదిద్ది సైకో పాలనను నాటి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తలపించారన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు, ఉప ముఖ్యమశీత్రిగా పవన్ కళ్యాణ్ సారధ్యంలో కేంద్ర ప్రభుత్వం నుండి 20లక్షలు కోట్లు తీసుకువచ్చి చేస్తున్న రాజదాని, పోలవరం, రాష్ట్రంలో తీసుకువస్తున్న పరిశ్రమలు, నరసాపురం నుండి అభివృద్ధి చేసిన ప్రత్యేక రైళ్ళు కోసం కార్యకర్తలకు వివరించారు. ప్రధాని మోది సహకారంతో విశాఖలో మూతపడుతున్న స్టీల్ ప్లాంట్ కు కల్పించిన ప్రోత్సాహం, విశాఖలో డేటా సెంటర్లు ఏర్పాటు, పుట్టపర్తిలో డిఫెన్స్ ప్రాజెక్టు, కడపలో రూ.20 వేల కోట్లుతో స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు చేపట్టినట్టు ఆయన వివరించారు. నరసాపురం బైపాస్ రోడ్డుకు రూ.600 కోట్లుతో అభివృద్ధి చేస్తున్నామన్నారు ఈ సభలో ప్రభుత్వ సలహాదారు ఎం ఏ షరీఫ్, ఆచంట ఎమ్మెల్యే పీతాని సత్యనారాయణ, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, తెలుగుదేశం నరసాపురం ఇంచార్జి రామరాజు, మత్యాకార అభివృద్ధి కార్పొరేషన్ చేర్మెన్ కొల్లు పెద్దిరాజు కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్వారకా తిరుమలలో 'వి బి జి రాంజీ జాతీయ ఉపాధి హామీ పథకం' ప్రారంభం.

### ప్రారంభించిన మల్లిపెద్ది వెంకటేశ్వరరావు.


**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 2 ద్వారకా తిరుమల ప్రతినిధి.**



ద్వారకాతిరుమల మండలంలోని ద్వారకాతిరుమల గ్రామంలో గురువారం ఉపాధి హామీ పథకానికి సంబంధించి కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును విక్షిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ'“వి బి జి రాంజీ జాతీయ ఉపాధి హామీ పథకం'గా మారుస్తూ, పని దినాలను పెంచుతూ ఈ పథకాన్ని జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కూలీలకు మరింత ఉపాధి కల్పించే ఉద్దేశంతోనే పని దినాలను పెంచడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని, దీనిని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, ఏపీఓ రాంజీ, డిప్యూటీ ఎంపీటీవో, ద్వారకా తిరుమల గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాస్, గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అందుగుల రాములు , బిజెపి మండల ఉపాధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు, జనసేన మండల ఉపాధ్యక్షులు చిలుకూరి ఫణి ,కూటమి నాయకులు, ఉపాధి హామీ విభాగం నుంచి టి.ఏ గంగాధర్, ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గ మరియు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ వేతనదారులు పాల్గొన్నారు.




## నెల్లూరు ప్రభుత్వ స్కూళ్లకు కార్పొరేట్ హంగులు.. మంత్రి పొంగూరు నారాయణ

**- ఆర్.ఎస్.ఆర్ స్కూల్‌లో మంత్రి నారాయణ ఉన్నత స్థాయి సమీక్ష**
**- ప్రభుత్వ విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు**
**- పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్య**
**- కలెక్టర్ హిమాన్షు శుక్లా, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, పొంగూరు శరణిలతో కలిసి ఉపాధ్యాయులతో సమీక్ష**
**- గత ఐదేళ్లుగా మూతపడిన వి.ఆర్ స్కూల్‌ను ప్రభుత్వం రాగానే పునఃప్రారంభించాం**
**- దాతలు దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల సహాయంతో అద్భుతంగా మారిన స్కూళ్లు.**
**- పాత రేకుల షెడ్ల స్థానంలో కోట్లాది రూపాయలతో 41 అధునాతన గదుల నిర్మాణం.**
**- నారాయణ విద్యాసంస్థల ఫౌండేషన్ సపోర్ట్,**
**- స్టడీ మెటీరియల్‌తో ప్రభుత్వ విద్య బలోపేతం.**
**- ప్రభుత్వ స్కూళ్లలో విద్యా ప్రమాణాలపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిరంతర సమీక్షలు.**
**- నగరంలోని 15 పాఠశాలలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని జెడ్పీ స్కూళ్లను కూడా మోడల్ స్కూల్స్‌గా తీర్చిదిద్దుతాం: మంత్రి నారాయణ**





**నెల్లూరు, జులై 2, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరులో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి విద్యావ్యవస్థలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతున్నట్లు రాష్ట్ర పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. స్టోన్ హౌస్ పేటలోని ఆర్.ఎస్.ఆర్ పాఠశాల ఆధునీకరణ పనులను గురువారం మంత్రి పరిశీలించారు., జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కుమార్తె పొంగూరు షరణిలతో కలిసి ఉపాధ్యాయులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఆర్ఎస్ ఆర్ లో పాత రేకుల షెడ్ల స్థానంలో 41 గదులతో అత్యాధునిక భవనాలను నిర్మించడమే కాకుండా, నారాయణ విద్యాసంస్థల ఫౌండేషన్ సపోర్ట్‌తో ప్రభుత్వ స్కూళ్లలోనే కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందిస్తామని మంత్రి తెలిపారు. నగరంలోని 15 స్కూళ్లతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని జెడ్పీ స్కూళ్లను కూడా ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. గత ఐదేళ్లుగా నిర్లక్ష్యానికి గురై మూతపడి ఉన్న వి.ఆర్ స్కూల్‌ను, కూటమి ప్రభుత్వం రాగానే ఇచ్చిన హామీ మేరకు వెంటనే పునఃప్రారంభించామని తెలిపారు. ఈ స్కూల్లో కేవలం 1,000 సీట్లు ఉంటే, రికార్డు స్థాయిలో 2,000 మందికి పైగా విద్యార్థులు అడ్మిషన్ల కోసం పోటీ పడటం ప్రభుత్వ పాఠశాలలపై పెరిగిన నమ్మకానికి నిదర్శనమన్నారు. ఇదే స్ఫూర్తితో నెల్లూరు నగరంలోని మరో 15 పాఠశాలలను దాతల సహకారంతో కార్పొరేట్ స్థాయిలో డెవలప్ చేయాలని నిర్ణయించామని, దాతలు దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ల ఆర్థిక సహాయంతో కోట్ల వ్యయంతో నూతన భవనాలనుట నిర్మించామన్నారు.

మౌలిక సదుపాయాలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించేందుకు నారాయణ విద్యాసంస్థల ప్రతినిధి పొంగూరు షరణి నేతృత్వంలో ప్రత్యేక ఫౌండేషన్ కోర్సులు, స్టడీ మెటీరియల్, మరియు క్వశ్చన్ పేపర్లను ఉచితంగా అందజేస్తూ అండగా నిలుస్తున్నామని చెప్పారు. ప్రభుత్వస్కూళ్లలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, కష్టపడే విద్యార్థులు ఉన్నారని...వారికి సరైన మార్గదర్శకత్వంఅందిస్తే అద్భుతాలు సాధిస్తారన్నారు. స్కూళ్లలో విద్యా ప్రమాణాలపై నిరంతర నిఘా ఉంచేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా సమీక్షలు జరుగుతాయని, నగరంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని జెడ్పీ స్కూళ్లను కూడా వేగంగా ఆధునీకరించి ప్రభుత్వ విద్యా రంగంలో సరికొత్త రికార్డు సృష్టిస్తామని మనారాయణ ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్,డిఈఓ బాలాజీ రావు,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ,మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి,కార్పొరేటర్ కిన్నెరమాల్యాద్రి,ప్రభుత్వహైస్కూల్స్ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ,సంక్షేమం కూటమి ప్రభుత్వం ధ్యేయం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు, జులై 2, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ఓవైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమం సమపాళ్లలో సాగుతున్నాయని కోవూరు శాసన సభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం మండలం ఇసుకపాళెంలో ప్రభుత్వం ప్రస్టాత్మకంగా నిర్వహిస్తున్న పేదల సేవలో కార్యక్రమంలో కోవూరు శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

. ఈ సందర్భంగా గ్రామంలోని కూటమి నాయకులు ఎమ్మెల్యే కి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు వద్దకు శాసన సభ్యులు వెళ్లేలా ప్రజాసేవలో కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు నాయుడు రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఓగ్రామంలో తిరిగి ఆగ్రామ సమస్యలు తెలుసుకుని ప్రజలతో మమేకం అవుతారన్నారు. తాను ప్రతి నెలా ఒకటిన నియోజకవర్గంలో ఓ గ్రామంలో ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతోందన్నారు. ఇసుకపాలెంలో ఒకే ఇంట్లో ముగ్గురు ఆడపిల్లలు ఉంటే ముగ్గురికి తల్లికి వందనం మంజూరైందన్నారు. అలాగే ఏడాదికి మూడు సిలిండర్లు కూడా అందజేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఒకే కుటుంబంలో వృద్ధాప్య ,వితంతు పెన్షన్లతో పాటు దివ్యాంగు పెన్షన్లు కూడా గ్రామంలో అందుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వము పేదల ప్రభుత్వ మన్నారు.



రాబోవు రోజుల్లో కొత్త పింఛన్లు కూడా అందజేయబోతున్నామన్నారు. త్వరలో పేదలకు పక్కా ఇల్లు ప్రభుత్వం మంజూరు చేయనుందన్నారు. ఎన్నో ఎళ్లుగా తాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్న తమ గ్రామంలో తాగునీటి సౌకర్యంకలిగిందనిప్రజలుఆనందంవెళ్లబుచ్చుతున్నారన్నారు. గ్రామంలో పంచాయతీరాజ్ నిధులు ద్వారా 10 సీసీ రోడ్లు రూ.53లక్షలతో నిర్మించామన్నారు. విలేజ్ హెల్త్ సెంటర్ రూ.36లక్షలతో నిర్మించామన్నారు విద్యుత్ శాఖ తరపున రూ.30 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. జలవనరుల శాఖ ద్వారా 35 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టమన్నారు.


అనారోగ్యంతో బాధపడుతున్నవారికి గ్రామంలో రూ.10 లక్షలను పదిమందికి ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో గ్రామంలో మౌలిక వసతుల ఏర్పాట్లకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన పింఛన్లు త్వరలో మంజూరు చేస్తామన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తమ ఓటును పరిశీలించుకోవాలన్నారు. ప్రతి ఇంట్లోని అర్హులైన కొత్త ఓట్లు నమోదును చేయించుకోవాలన్నారు. ఓటు హక్కు ఉంటేనే సంక్షేమ పథకాలు అందుతాయని, అశ్రద్ధ చేయొద్దన్నారు. గ్రామంలో బి ఎల్ ఓ లకు సహకరించి పూర్తి వివారాలు అందజేయాలన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే లబ్దిదారులతో

మమేకమయ్యారు. కార్యక్రమంలో అధికారులు కూటమి నేతలు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజలు గుండె చప్పుడే సినీయర్ జర్నలిస్ట్ కోదండ.

**- సమాజానికి 27ఏళ్ళుగా నిరంతర సేవ.**
**- అధికారులను కదిలించే కథనాలు మలిచిన వైనం.**
**- ఆ కథనాలు ద్వారా ఎంతో మంది రైతులకు న్యాయం.**
**- నీతి నిజాయితీ నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం ఆ జర్నలిస్ట్.**
**- కోదండ సేవలు అభినందనీయం.**
**- ఆయురారోగ్యాలు మరెన్నో విజయాలతో జీవించాలని ఆకాంక్ష.**
**- సినీయర్ మనం పత్రిక జర్నలిస్ట్ కోదండ్ కు జనులు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు.**






**కుందుర్పి, జూలై 2 (జనసముద్రం)న్యూస్ :**

గత 27ఏళ్ళుగా మండలానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు,, సినీయర్ జర్నలిస్ట్ బి, కోదండ రాముడు మనం పత్రిక జన్మదిన సందర్భంగా జనులు కలసి,చరవాణి ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కోదండకు జన్మ దిన వేడుకలును గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు, గ్రామ పెద్దలు అధికారులు ,అనాదికారులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సన్మానించారు. సామాన్య గుండె చపట్టు వినిపించేలా, ప్రజలు గొంతుకుగా కుందుర్పి మండలానికి సినీయర్ జర్నలిస్ట్ మనం పత్రిక విలేఖరి గా నిలిచారన్నారు. ఆ జర్నలిస్ట్ నీతి నిజాయితీ నిబద్ధతకు మారుపేరు అన్నారు. ఆయన సమాజానికి చేరవేసిన సేవలు అభినందినీయమని ప్రశంసించారు. ఆయనకు మిత్రులు అభిమానులు శుభాకాంక్షలు వెల్లువ చేశారు. సమాజానికి ఆయన చేసిన నిర్భయమైన అవినీతి, అక్రమాల పైన నీకు తెల్చేలా రిపోర్టింగ్ తో ప్రచురించేలా అంకితభావిత సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన ఏనాడు కూడా ఫలితాన్ని ఆశించకుండా పనిచేసిన గొప్ప జర్నలిస్ట్. నేడు జర్నలిస్టు రంగం ఎర్నలిజం అవుతున్న తరుణంలో జర్నలిస్ట్ రంగానికి వన్నెతెచ్చిన సీనియర్ పాత్రికేయుడు ఆయనకే దక్కిందన్నారు. పలువురు మాట్లాడుతూ బి,కోదండ రాముడు అను నిత్యం పాఠకులు కోసం ఎదోఓక కొత్త సమాచారాన్ని చేరవేసే ఆలోచనతో పరితపిస్తూ దిశగా విధినిర్వహణలో సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా కోదండ రాముడు మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆదరణే తనకు గొప్ప బలమని పేర్కొన్నారు. సమాజ సేవకు నిరంతరం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, యువత, మహిళలు, అభిమానులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, ఆనందం , సుఖసంతోషాలతో, నిండిన జీవితం కలగాలని మనసారా కోరుతూ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని అందరూ ఆకాంక్షించారు

# విలేఖరులు కావలెను

http://www.janasamudram.com

జనసముద్రం న్యూస్ పత్రిక లో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ
జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

సంప్రదించండి..

9494184136


Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram